## చాట్రాయి మండలంలో తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థి మహేష్ విస్తృత ప్రచారం..





**ఏలూరు ,మే 8 (వార్తాప్రభ) :** చాట్రాయి మండలం, పోలవరం గ్రామంలో టి డి.పి. అభ్యర్థి పార్ధసారధి తరుపున భారీ ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో టిడిపి ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ మరియు నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్ధసారధి కుమారుడు, కోడలు కొలుసు నితిన్ కృష్ణ కొలుసు అమృత ప్రచారంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయక ు లు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ అమూల్యమైన, అతి విలువైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి నూజివీడు ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్ధసారధి ని మరియు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ని అధ్యధిక మెజారిటితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెడన పట్టణంలో దేవినేని ఉమా ఎన్నికల ప్రచారం



**పెడన,మే 8 (వార్తాప్రభ) :** పెడన పట్టణం లో బుధవారం నాడు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వ రరావు టిడిపి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక రెండు మూడు వార్డులలో ఈ ప్రచారం జరిగింది పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాల సౌరి అసెంబ్లీ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ ల విజయాన్ని కాంక్షిస్తూ ఉమామహేశ్వరరావు ఓటర్లను కలుసుకొని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను )మాజీ కౌన్సిలర్ బూసం ఆన ందరావు వీణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్ రామాలయం వీధిలో మల్లాడి రాజేంద్ర ప్రసాద్ ఎన్నికల ప్రచారం



**కాకినాడ,మే 8 (వార్తాప్రభ) :** కూటమి అభ్య ర్థులను గెలిపించాలని కోరుతూ కాకినాడ సిటీ జగన్నాధపురం 23 వ డివిజన్ రామాల యం వీధిలో జనసేన పార్లమెంటు ఎన్ని కల కమిటీ సభ్యుడు మల్లాడి రాజేంద్ర ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. జనసేన, టి డి పి, బి జె పి వార్డు ఇంచార్జిలు , మహిళలు , నాయకులు , కార్యకర్తలు రాజేంద్రప్రసాద్ తో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అందరికీ ఉమ్మడి మేని ఫెస్టో పై అవగాహన కల్పించారు. మ్యానిఫెస్టోలో ఉన్న సూపర్ 6 , బి సి డిక్లరేషన్ గురించి అందరికీ వివరించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు రాబోయే ప్రభుత్వంలో ఇవ్వదలసి నట్లు తెలిపారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న వనమాడి వెంకటేశ్వర రావు ( కొండబాబు ) బ్యాలెట్ నెంబరు 4, ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ బ్యాలెట్ నెంబరు 9 మీద ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని వారు ప్రజలను కోరారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జ్ అడబాల రాంబాబు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పూర్ణ ,వీరేల్లి ఏసు, నులుకుర్తి సాయి, కే వెంకటలక్ష్మి, టి.సత్య ,మరియమ్మ, మణి,రవి, బుజ్జి, ఏసు ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బీవీ గెలుపు కోసమే పనిచేస్తాం

● మండల నాయకులు దేశాయ్ గురురాజ్,జనసేన మండల కన్వీనర్ ఎల్లప్ప



**నందవరం,మే 8 (వార్తాప్రభ) :** నందవరం జనసేన మండల కన్వీనర్ సి. యల్లప్ప బుధవారం దేశాయ్ నెట్వర్కు కార్యాలయంనందు టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రేఖగౌడ్ ఆదేశాలమేరకు విలేకరుల సమావేశాన్ని నిర్వహించా రు. జనసేన నాయకులు యలప్ప మాట్లాడుతు 15 రోజుల నుండి టీడీపీ నాయకులు గురురాజ్ దేశాయ్ తో కలసి మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారన్ని నిర్వహించమన్నారు. బీవీ జయనాగేశ్వరరెడ్డి గెలుపు లక్ష్యంగా జనసేన పార్టీ మండలంలో పనిచేస్తుందని తెలిపారు. అనంతరం గురురాజ్ దేశాయ్ మాట్లాడుతు జనసేన పార్టీ నాయకులు మేము కలిసి గ్రామాలలోని ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను తెలియజేశా మన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇర్ఫాన్ భాష, బంగారి, అంజి,నరసింహులు,మిన్నల్ల, టీఎన్ఎస్ఎఫ్ సోషల్ మీడియా మండలం అధ్యక్షులు సలీమ్ మరియు టిడిపి నాయకులు రామన్న గౌడ్, టిడిపి కార్యకర్తలు కళ్ళెల్ శివ, శాదిక్, కాసీం తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి..



**కంచిలి, మే 8 (వార్తాప్రభ) :** విప్లవ జ్యోతి, మన్యం వీరుడు, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి కార్యక్రమం కంచిలి మండలం, బూరగాం గ్రామంలో గణిత అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముందుగా ఆయన విగ్రహంకు ,విగ్రహ నిర్మాణ దాత బొట్ట శ్రీరాములు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచ్ మద్దు సర్వేశ్వర రావు ఆయన విగ్రహంకు తిలక ధారణ చేసి,అల్లూరి సీతారామరాజు ఆదర్శ నీయుడని,అల్లూరి ఆశయ సాధనకు మన మందరం ఆయన అడుగు జాడల్లో నడుస్తూ,కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు, గ్రామస్తులు పిల్లల లింగరాజు,బద్రి ఢిల్లీ రావు, డొక్కరి రామరావు,బడియా గాంధీ,మద్దీల శ్యాంసుందర్,మద్దు భీమయ్య బొట్టా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మను గెలిపించండి: సత్యప్రభ తనయుడు సాయి తర్షిత్



**ప్రత్తిపాడు,మే 8 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా ఆశయ సాధనలో భాగంగా నియోజక వర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థినిగా పోటీ చేయుచున్న తన తల్లి వరుపుల సత్య ప్రభ రాజా గెలుపు కోసం తనయుడు వరుపుల వారసు డు. నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ యువ నాయకులు , యువకిశోరము సాయి తర్షిత్ ప్రత్తిపాడు మండలం, ఉత్రకంచి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. టిడిపి శ్రేణులు సాయి తర్షిత్ ఘన స్వాగతం పలికారు... అడుగడుగున మహిళలు స్వాగతం పలుకుతూ, పూలు చల్లుతూ, హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు.. అమ్మను గెలిపించే బాధ్యత మాది అంటూ తర్షిత్ కి హామీ ఇచ్చారు. యువకులు తర్షిత్ తో ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులు అంతా రాజన్న వారసుడు వచ్చాడు అంటూ నినాదాలతో ప్రచారం హోరెత్తించారు. ప్రచారంలో భాగంగా తర్షిత్ కర పత్రాలు పంచుతూ మ్యానిఫెస్టోలో అంశాలు ప్రచారం చేస్తూ అమ్మని గెలిపించాలని,సైకిల్ గుర్తుపై ఓటు వేయాలి అని ఓటర్లను కోరారు. స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ,జనసేన,బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## యాదవ అభ్యర్థులకు సంఘ నేతల సంఘీభావం..





**విశాఖపట్నం,మే 8 (వార్తాప్రభ) :** అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యే సేవా తత్పరులు, యాదవ అభ్యర్థులు గెలవాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు విశాఖలో యాదవ అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ తరుపున వారు గాజువాక టీడీపీ గా అభ్యర్థి గా పోటీచేస్తున్న పల్లా శ్రీనివాసరావు యాదవ్, విశాఖ సౌత్ లో జనసేన నుండి పోటీచేస్తున్న శ్రీ చేన్నుబోయిన వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ లను కలసి, వారు గెలవాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు ఆలా వీరూ యాదవ్, నున్న భూషణ్ యాదవ్, పాకనాటి హరి కృష్ణ యాదవ్, పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ (ఫిరంగి పురం)మరియు వరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రచారం



**బీమారం,మే 8 (వార్తాప్రభ) :** బీమారం మండలం, ఖాజీపల్లె గ్రామంలో పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం కాజిపల్లి గ్రామంలో ఎంపీటీసీ పెద్దల రూప బాబు, తెలంగాణ రాష్ట్ర దురాల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ లు విస్తుత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీ కృష్ణ ఎంపీ గా గెలిస్తే నియోజకవర్గం లో మంచి అభివృద్ధి జరుగుతుందని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయులు మాజీ కేంద్ర మంత్రి పెద్దపెల్లి ఎంపి గడ్డం వెంకటస్వామి మనమడు అన్నారు. వారు ఎంపీగా గెలిస్తే నిరుపేద కుటుంబాలకు తాత లాగా ఆపద్బాంధవుడు గా మంచి పనులు చేస్తారన్నారు. నిరంతరం అభివృద్ధి కోసమే కృషి చేస్తారని నియోజకవర్గ ప్రజలతో ప్రతి కుటుంబ సభ్యులతో కలిసిపోతారన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి వంశిక్రిష్ణ కు మంచి మెజారిటీ ఇవ్వాలని ప్రజలలో అవగాహన కల్పిస్తూ గెలుపు కోసం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కుల సంఘ నాయకులు సైనికుల పనిచేసి భారీ మెజారిటీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దయ్యాల రాకేష్, లింగం రాజేష్, గోదారి బానేష్, బోయ మహేందర్, గొల్లపల్లి సంతోష్, పళ్ళ అర్జజయ్య, నరేందర్, బండారి సత్యనారాయణ, చిర్రం రామయ్య, పేగ బుగ్గయ్య, తిరుపతి రామ అక్క రజిత ముదిగి లక్ష్మి, బుచ్చక్క, బీరక్క, శేషక్క, గట్టమ్మ, లక్ష్మమ్మ, పెగ భాగ్యరవు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తే రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తాం - బొర్రా కిరణ్

● కవులూరు లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారం







**జి.కొండూరు,మే 8 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తే ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలను తప్పనిసరిగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, ముఖ్యంగా రూ.రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని అన్నారు. సార్వత్రి క ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కవులూరు గ్రామంలో బొర్రా కిరణ్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కిరణ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా కిరణ్ గ్రామస్తులను కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన మరుక్షణమే ఏపీ కి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా, సొంత ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇల్లు నిర్మాణం,కెజి నుంచి పీజి వరకు ఉచిత విద్య, వృద్ధుల కు,వితంతువులకు రూ.4వేల పెన్షన్, వికలాంగులకు రూ.6000 పెన్షన్, ఉపాధి హామీ కూలి రోజుకు 400 రూపాయలు, మొదటి యాదాదిలో కేంద్ర ప్రభుత్వం నుంచి 30 లక్షలు, రాష్ట్రం ద్వారా 2.25 లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50శాతం లాభం తో మద్దతు ధర కల్పించడం వంటివి పథకాలను గ్యారెంటీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తు పై రెండు ఓట్లు వేసి ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ ఎంపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న వల్లూరు భార్గవ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న బొర్రా కిరణ్ అను నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి ఎంపీ అభ్యర్థి తంగెళ్ల బెట్టింగుల ముఠా నాయకుడు

● అతనిని ఓడించి కాకినాడను కాపాడుకోవాలని తల్లీ, కొడుకుల వినతి



**కాకినాడ,మే 8 (వార్తాప్రభ) :** కాకినాడ పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి కూటమి తరుపున పోటీ చేస్తున్న తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ బెట్టింగ్లను నిర్వహించి ఎంతోమంది జీవితాలను నాశనం చేశాడని అతన్ని ఓడించి కాకినాడ ప్రజలు మేలు చేసుకోవాలంటూ అనంతపురంనకు చెందిన పసుపులేటి పద్మావతి, పసుపులేటి సందీప్ రాయల్ అనే తల్లి కొడుకులు కాకినాడ పార్లమెంట్ ఓటర్లను కోరారు. ఉదయ్ ప్రవర్తిస్తున్న తీరువల్ల, అతను మహిళల పట్ల వ్యవహరించే విధానం అతను చెప్పే మాటలకు చాలా తేడా ఉందన్నారు. అందువల్ల కాకినాడ పార్లమెంట్ తరఫున అభ్యర్థిని మంచి వాడ్ని ఎంపిక చేసుకోవాలని వారు సూచించారు. బుధవారం కాకినాడలోని ఓ హోటల్లో పసుపులేటి సందీప్ రాయల్, పసుపులేటి పద్మావతి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ తాను పవన్ మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జిగా వ్యవహరించే వారినని అప్పుడు ఉదయ్ తీరు నచ్చక ఎన్నోసార్లు జనసేన అధినేత పవన్ దృష్టికి తీసుకెళ్లినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఉదయ్ మహిళలను దుర్భాషలాడేవాడని, దాన్ని తాను మందలించడంతో తనపై పార్టీ కార్యాలయం నుంచి తొలగింపు చేసినట్లు సందీప్ చెప్పారు. అలాగే అతను వల్ల సుమారు 42 మంది ఉద్యోగులు తొలగింపు చేసేలా చేశారన్నారు. ఉదయ్ నిర్వహిస్తున్న వ్యాపార సంస్థలన్నీ తప్పుడు పత్రాలతో నిర్వహిస్తారని ప్రభుత్వాన్ని కూడా టాక్సను ఎగ్గొడతారన్నారు. అంతే గాక అతనిపై దుబాయిలో కేసు కూడా నమోదు అయిందని ఆరోపించారు. గతేడాది జూన్ 12న హైదరాబాదు పార్టీ కార్యాలయం తగలబెట్టడంలో తంగెళ్ల కీలక పాత్ర పోషించారన్నారు. ఆ విషయాన్ని పవన్ దృష్టికి వెళ్ళనీయకుండా ఎంతో మంచిగా వ్యవహరించేవారన్నారు. ఉదయ్ ఆది నుంచి బ్లాక్ మెయిల్ చేసే విధానం కలిగి ఉన్నాడని సందీప్ చెప్పారు. కాకినాడ ప్రజలు మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని సందీప్ సూచించారు. ఉదయ్ గురించి ఎన్నో విషయాలు తెలిసినా జనసేనాని పవన్ అతన్ని నమ్మడం చాలా బాధాకరమని తల్లీ, కొడుకులు సందీప్, పద్మావతిలు వెల్లడించారు.

## వచ్చేది టిడిపి ప్రభుత్వమే చంద్రబాబు సీఎం అవుతాడు

● మాజీ జడ్పీ చైర్మన్ పుష్పవతి



**నందవరం,మే 8 (వార్తాప్రభ) :** నందవరం మండలంలో 30వ బుత్ మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో టిడిపి ప్రవేశ పెట్టిన సూపర్ 6 పతకాల గురించి మహిళలకు వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో కూటమి బలపరచిన అభ్యర్థి డాక్టర్ బీవీ. జయనగేశ్వర రెడ్డిని మరియు ఎంపీ అభ్యర్థి అయిన పంచాలింగల నాగరాజును అఖండ మెజార్టీ తో గెలిపించాలని ఆమె మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జంబు నాగరాజ్ గౌడ్, మస్తాన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి ఉమ్మడి పార్టీలతోనే సాధ్యం - కాగిత శిరీష



**కృత్తివెన్ను,మే 8 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిధిలో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలందరికీ తెలిసేలా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకునే క్రమంలో పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం గర్విపూడి పంచాయతీలో పర్యటించిన కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీష రాష్ట్ర అభివృద్ధి ఉమ్మడి పార్టీలతోనే సాధ్యమని అన్నారు వైసిపి మేనిఫెస్టోలోని అంశాల్ని, ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో అంశాల్ని పరిశీలించినట్లయితే ప్రజపయోగ సంక్షేమ పథకాలు ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో లోనే ఉన్నాయని ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి పార్టీలకు సంబంధించి పార్లమెంటు అభ్యర్థి అయిన బాలశౌరిని, పెడన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కృష్ణ ప్రసాద్ ను గెలిపించాల్సిందిగా కాగిత శిరీష అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్



**మార్కాపురం, మే 8 (వార్తాప్రభ) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా మార్కాపురం చెందిన న్యాయవాది, బీసీ సంఘం నాయకులు పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్ కృష్ణయ్య ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, బీసీ మహిళా సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## నానాజీకి పెద్ద ఎత్తున మహిళల మద్దతు



**కాకినాడ రూరల్,మే 8 (వార్తాప్రభ) :** జనసేన, తెలుగు దేశం, భాజపా కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ)కి మహిళలు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. బుధవారం కాకినాడ రూరల్ కు చెందిన మహిళలు, యువకులు పెద్ద ఎత్తున గొడారి గుంటలో గల నానాజీ స్వగృహంలో నానాజీ తనయుడు పంతం సందీప్ ను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈనెల 13వతేదీన జరుగనున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న తన తండ్రి పంతం నానాజీకి బ్యాలెట్ లో 6వ నెంబరులో గల గాజు గ్లాసు గుర్తు పై, ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కి బ్యాలెట్ లో 9వ నెంబరు లో గల గాజు గ్లాసు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని సందీప్ కోరారు.

## ప్రజా సంక్షేమం వైసిపితోనే సాధ్యం మైలా రత్నకుమారి



**కృత్తివెన్ను,మే 8 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను రాష్ట్ర అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యమని జడ్పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి అన్నారు. బుధవారం పోడు గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి శాసనసభ అభ్యర్థిగా ఉప్పాల రాము, ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖర రావు పోటీ చేస్తున్నారని, వారి ఎన్నికల గుర్తు ఫ్యాను అని ప్రజలకు వివరించారు. ఇరువురి అభ్యర్థులనుఅఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలుగా సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పని చేస్తున్నారని వివరించారు. ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వాన్నిదేని అన్నారు. మరొకసారి జగనన్న గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

## ప్రవాసాంధ్రుడు గిరి వితరణ



**విస్సన్నపేట,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో చంద్రుపట్ల గిరిజన తండా కు చెందిన వికలాంగ యువకుడు శ్రీను అనారోగ్యంతో ఆర్థిక బాధ లలో ఉండటంతో గుర్తించి ప్రవాసాంధ్రుడు వల్లభనేని గిరి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. పరిసర ప్రాంత వాసులు ఆయనను అభినందించారు.

భువనగిరి ప్రజలు గెలిపిస్తే ఢిల్లీలో కొట్లాడుతూ..

# జై స్వరాజ్ పార్టీ అభ్యర్థి వేముల నరేందర్



**భువనగిరి:మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి )**పార్లమెంటు ఎంపీ ఎన్నికల్లో భాగంగా భువనగిరి నియోజకవర్గంలో రాజకీయాలను తారుమారు చేస్తున్న జై స్వరాజ్ పార్టీ అభ్యర్థి వేముల నరేందర్ ప్రచారంలో దూసుకుపోతుండడంతో ప్రజలు రాజకీయ నాయకులు ఆలోచనలు పడ్డట్టు అయింది ఏది ఏమైనప్పటికీ రాజకీయాలు ఒకేలా ఉండవని విశ్లేషకులు భావిస్తున్నారు ప్రజలు కూడా ఆలోచనపరులు రాజ్యాంగం కల్పించిన హక్కును ఓటు ద్వారా నిరూపించుకోవాలని భావిస్తున్నారు. పేద ధనిక అని తేడా లేకుండా అందరికీ విద్య వైద్యం అందించే బాధ్యత ప్రభుత్వాలదే కాబట్టి సరిపడ నిధులు కేటాయించడానికి పార్లమెంట్లో కొట్లాడుతా అని చౌటుప్పల్ పరిధిలో రోజురోజుకి పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి మునుగోడు నియోజకవర్గం మొత్తం గ్రౌడ్ వాటర్ పరీక్షలకు నిర్వహించి ప్రభుత్వ రికార్డులు రికార్డ్స్ లలో మెయింటైన్ చేయించుటకు పోరాడుతా అని రైతులు వల్ల అమ్మటంలో లోకంలో జరుగుతున్న మోసాలని అరికట్టు తనాన్ని, ఏకలో ప్రధాన పార్టీలు 70 సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తూ వారి గుర్తులను ఈవీఎంల మొదట సీరియల్ నెంబర్ కేటాయించడం ఆర్టికల్ 14 ఉల్లంఘన అని తారతమ్యం లేకుండా సీరియల్ నెంబర్ కేటాయించాలని తెలిపారు. హైకోర్టులో ఏదైనా కారణాల చేత న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టు లో యేసు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు..

# రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు దేశంలో ప్రభుత్వం మార్పు!!

- అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేది హస్తం పార్టీ - మనాలి ఠాకూర్
- పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, 11వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 8 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు దేశంలో ప్రభుత్వం మార్పుకు నాంది అని అన్నారు కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్, రామగుండం నగరపాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్. ఈ మేరకు బుధవారం డివిజనులో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేది హస్తం పార్టీ అని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోకండి అని అన్నారు. గడ్డం వంశీకృష్ణని హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుంది

- శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్




**శేరిలింగంపల్లి,మే 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని,ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.అని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు,అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్,బసవతారకం నగర్,కేశవ్ నగర్,గౌలిదొడ్డి నాయకులు మల్లేష్,వినోద్,రంగయ్య,తర్యా నాయక్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు,యువకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు నల్ల సంజీవ రెడ్డి,కృష్ణ ముదిరాజ్,వెంకటేష్ నాయక్,రమేశ్వరమ్మ,వెంకటేష్ ముదిరాజ్,వినోద్ నాయక్,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నగదు పట్టివేత

కోటి రూపాయలుగా చెబుతున్న అధికారులు



**ఇబ్రహీంపట్నం మే 08(వార్తా ప్రభ ప్రతినిధి):-** మైలవరం నియోజకవర్గం గొల్లపూడిలో ఒక వ్యక్తి ఇంట్లో నుండి సుమారుగా కోటి రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు అధికారులు. లభించిన సమాచారం వరకు గొల్లపూడి ఆలూరి సురేష్ అనే వ్యక్తి ఇంట్లో సోదాలు జరపగా ఆయన వద్ద నుండి కోటి రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.గొల్లపూడిలో మైలవరం టిడిపి నేత అనుచరుడు ఆలూరి సురేష్ ఇంట్లో కోటి రూపాయలు స్వాధీనం చేసుకొన్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి విచారణ జరిపించిన అనంతరం చట్టప్రకారం చర్యలు తీసుకొంటామన్న ఎన్నికల అధికారిణి తెలిపారు.ఈ అధికారి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధా తెలిపారు.

# పాన్ డబ్బా కిట్టన్న గోల్డెన్ మనస్సు!!

- సిల్వర్ జూబ్లీ పెళ్లిరోజున సేవా కార్యక్రమాలు
- వృద్ధులకు, చిన్నారులకు, నిరుపేదలకు అన్నదానం




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 8 (వార్తాప్రభ ప్రతినిధి)** పాన్ డబ్బా కిట్టన్నది నూటికి నూరు శాతం గోల్డెన్ మనస్సు అని పలువురు స్నేహితులు అభినందిస్తున్నారు. గోదావరిఖని ఐబీ కాలనీ ప్రాంతానికి చెందిన కసిరెడ్డి కిషన్ రెడ్డి బస్టాండ్ ప్రాంతంలో చిరు వ్యాపారి ( పాన్ డబ్బా). తన సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తన శ్రీమతి పద్మకు జీవితాంతం గుర్తుండిపోయే పుణ్య కార్యక్రమాన్ని అందించాడు. ఈ మేరకు బుధవారం అమ్మ పరివార్ అనాధాశ్రమంలోని చిన్నారులకు, వృద్ధులకు, నిరుపేదలకు అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంత సంపాదించాం అనేది ముఖ్యం కాదు.... సమాజానికి ఎంత ఉపయోగపడమనేది ముఖ్యం అని ఈ సందర్భంగా వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వారు కితాబు ఇచ్చారు.

# శబరిమల దర్శనం పాత పద్ధతిలోనే భక్తులకు కల్పించాలి

-తెలంగాణ రాష్ట్ర అయ్యప్ప ధర్మ ప్రచార సభ అధ్యక్షుడు బేతి తిరుమలరావు



**కూకట్ పల్లి,మే8 (వార్తాప్రభ):**శబరిమలలోని స్పాట్ బుకింగ్ సదుపాయాన్ని నిలిపివేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ద్వారా రోజుకు 80,000 మందిని పరిమితం చేసిన ట్రావెన్కోర్ దేవస్వామ్ బోర్డు టిడిబి చర్యపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం బోర్డు చర్య తుగ్లక్ పరిష్కారమని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు ఆరోపించారు కొన్ని సంవత్సరాల క్రితం పోలీసుల ఆధ్వర్యంలో శబరిమల వర్చువల్ క్యూ వ్యవస్థ ప్రారంభమైంది. పెద్దగా సమస్యలు లేకుండా ముందుకు పోయిన వర్చువల్ క్యూ రెండు సంవత్సరాల క్రితం పోలీసుల నుండి ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యంలోకి తీసుకుంది అప్పటినుండి సమస్యలు ప్రారంభమయ్యాయి. పోలీసులతో ఈగో సమస్య తీవ్రమైంది. అందువల్ల గత శబరిమల సీజన్లో తీర్థయాత్ర దర్శనం కోసం 12 గంటల నుండి 18 గంటల వరకు భక్తులు క్యూ లైన్లలోనే వేచి ఉండడం జరిగింది,గత సంవత్సర కాలం పాటు భక్తులు వచ్చిన సీజన్లో కూడా ఇంతకంటే ఎక్కువ సమయం దర్శనం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. స్పాట్ బుక్కింగ్ నిలిపివేయబడటానికి అదనంగా ఆన్లైన్ బుకింగ్ మండల కాలం ప్రారంభమయ్యే ముందు మూడు నెలల్లోపు ప్రారంభం కాబోతుంది.తిరుమల తిరుపతి నమూనా అమలు గురించి దేవాదాయ శాఖ బోర్డు చెబుతోంది. తిరుపతిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల బోర్డులు అందజేస్తున్నాయి. క్యూ లో నిలబడిన భక్తులకు ఆహారం అందుతుంది. ఇక్కడ నీరు కూడా ఇవ్వడానికి వ్యవస్థ లేదు. ఆన్లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే దర్శనం అనుమతించడానికి బోర్డు తొలగింపు అక్షరాభ్యాసం లేని భక్తులను విచారిస్తుంది. అలాగే, తమిళనాడు, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ తెలుగు మొదలైన రాష్ట్రాల నుండి భక్తులకు కొత్త నియంత్రణ తెలియకుండా వలయును.ఈ సందర్భంలో గురువులతోపాటు వివిధ అయ్యప్ప భక్తసంస్థలు సంబంధిత వ్యక్తులకు సమావేశం ఏర్పాటు చేశారు. మరింత భక్తులకు వచ్చే ఇతర రాష్ట్రాలలో ఇలాంటి యోగాన్ని పిలవాలి. నిర్ణయాలు ఇదే రాష్ట్రాలలో ప్రచురించబడాలి. అల్లాత పక్షం శబరిమల దర్శనం నుండి తీర్థటకరే అకటుం. నిర్ణయం పునపరిశోధించకపోతే సేవ శబరిమల క్యాంపెయిన్ పునఃప్రారంభించబడుతుందని రద్దీని నియంత్రించడానికి శాస్త్రీయ అధ్యయనం అవసరమని ఏబీఏపీ నేషనల్ ప్రెసిడెంట్ అయ్యప్పదాస్ చెప్పారు.

# అకాల వర్షాలతో ముంపు ప్రాంతంలోని ప్రజలకు తీవ్ర ఇబ్బంది

-కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ తో కలిసి స్వయంగా పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,మే 8 (వార్తాప్రభ):** నిన్న రాత్రి కురిసిన అకాల భారీ వర్షం కారణంగా ముంపు ప్రాంతలలో కలిగిన సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీ లో ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పర్యటించి,పరిశీలించి, సహాయక చర్యల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆకాలంగా కురిసిన భారీ వర్షం నేపథ్యంలో ప్రజలకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలు అప్రమత్తంగా ఉండలని,సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని,ప్రజలకు అందుబాటులో ఉండలని అధికారులకు తెలియచేసిన ప్రభుత్వ విప్ గాంధీ.వర్షకాలం దృష్ట్యా ముంపు ప్రాంతాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలో భాగంగా అన్ని రక్షణ చర్యలు తీసుకోవాలని,మాన్ సున్,ఎమర్జెన్సీ టీమ్స్ లు అన్ని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని,ప్రజలకు అందుబాటులో ఉండలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్లి పరిష్కరించాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు,జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు వర్షాలను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని,పెండింగ్ పనులలో ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలనీ చెప్పడం జరిగినది.గత వర్షాకాలంలోహానాలా పొంగి ప్రవహించడం ద్వారా ఇండ్లలోకి నీరు ప్రవహించి,పరిసరాలు నీటమునిగిన పరిస్థితి హావిదితమే దీనిని దృష్టిలో పెట్టుకొని మళ్లీ పునరావృతం కాకుండా పనులు చేపట్టామని,నాలా లో పేరుకుపోయిన చెత్త,మట్టిని హౌపూడిక తీత ద్వారా తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని, అధికారులు తెలియచేసారు.అదేవిధంగా ప్రజలు అందరు వర్షాలను దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండలని, అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దు అని,ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని, భారీ వానల నేపథ్యంలో అనవసరంగా రిస్కు తీసుకోవద్దని,అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెల్లకుండా వుండాలని,తగు స్వీయ జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సీఎం మోహన్ యాదవ్ పర్యటన అడ్డుకుంటాం

-కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్



**హైదరాబాద్, మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: తెలంగాణలో రేపు ఏర్పాటు చేసిన యాదవ ఆత్మీయ సమ్మేళణానికి ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరు కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ పర్యటనను అడ్డుకుంటామని గ్రేటర్ హైదరాబాద్ యాదవ యువ నేత, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ హెచ్చరించారు. బిజెపి యాదవులను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటుందని అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణ రాష్ట్రం నుండి యాదవులకి ఎలాంటి సముచిత స్థానం కల్పించలేదని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ యాదవుల కంచుకోట అని, గతంలో సికింద్రాబాద్ లోక్ సభ స్థానంలో బండారు దత్తాత్రేయ, అంజన్ కుమార్ యాదవ్ లు గెలవడం జరిగిందన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో యాదవులకు ఒక్క సీటు కూడా కేటాయించ లేదన్నారు. యాదవులకి కంచుకోటగా ఉన్న సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఈ ఎన్నికల్లో కేటాయించక పోవడంతో యాదవులకు అన్యాయం జరిగిందన్నారు. యాదవులకు సముచిత స్థానం కల్పించడం లేదని, రాష్ట్రంలో బిజెపి యాదవులకు ఒక్క నామినేట్ పోస్ట్ కూడా కేటాయించలేదని మండి పడ్డారు. యాదవులకు తీవ్ర అన్యాయం చేస్తున్న బిజెపి ఇప్పుడు ఓటు బ్యాంకు రాజకీయం కోసం మధ్యప్రదేశ్ నుంచి విచ్చేసిన మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# ఇండియా కూటమికే బీసీ సంఘాల మద్దతు

- జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి.



**కూకట్ పల్లి, మే 8 (వార్తాప్రభ):**కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చాక ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు వెళుతోంది. అలాంటి పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి మరింత బలాన్ని ఇవ్వాలి. కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు చూస్తుంటే మనకు అర్థం అవుతుంది.. దేశంలోని సంపద సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయబద్ధంగా అందాలంటే కులగణన చేపట్టాలి, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి, అది కేవలం కాంగ్రెస్తోనే సాధ్యం అని అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్ల పై ఉన్న 50% పరిమితిని ఎత్తివేస్తామని రాహుల్ గాంధీ చెప్పడం శుభసూచికమని అని తెలిపారు.బీసీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి దక్కుతాయని దుండ్ర కుమారస్వామి అన్నారు. రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీ భారతీయ జనతా పార్టీకి బీసీల ఓట్లు అడిగే హక్కు లేదని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి అన్నారు. బీసీలను విస్మరిస్తున్న బీజేపీని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని దుండ్ర కుమారస్వామి అన్నారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు బీజేపీ ప్రాధాన్యత ఇవ్వడం లేదు. బీసీల సమస్యలపై మాట్లాడే వ్యక్తులే పార్లమెంటులో ఉండాలని దుండ్ర కుమారస్వామి పిలుపునిచ్చారు.ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అండగా ఉంది కానీ నిరుపేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఎటువంటి విధంగా అందుబాటులో లేదన్నారు. ప్రజల జీవనోపాధిని ఊహించని విధంగా నాశనం చేసింది ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం వల్ల దేశానికి ఊహించినదానికంటే ఎక్కువ నష్టం జరుగుతూ ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూ ఎస్‌ల ఉపాధికి నష్టం జరిగింది. ప్రైవేట్ సంస్థలకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత ఉండదు.. అలా బీసీల జీవనోపాధికి తీవ్రమైన హాని చేస్తోంది బీజేపీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో , ముదిరాజ్ కుల సంఘం ఉపాధ్యక్షుడు గాంధీ నారాయణ, మున్నూరు కాపు కుల సంఘం కార్యదర్శి జ్వాల సత్యనారాయణ, మహేంద్ర బాబు వెంకటరమణ, రాజేష్ యాదవ్, సాయి, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యం

- కాంగ్రెస్ నేత శేరీ సతీష్ రెడ్డి



**కూకట్ వల్లి వే8 (వార్తాప్రభ):**మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానపరిచిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని కూకట్ పల్లి మున్సిపాలిటీ నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్కాజ్ గిరి ఓటర్లు డబ్బులు, మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులు మేధావులని,వారికి వెంటనే ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పట్నం సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సేవలందించారు అసలు నిజంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి పక్కా లోకల్ అన్నారు. రాజేందర్.. 2001 నుంచి 2021 వరకు ఇరవైఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదు.. 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి కు వచ్చావా..? నువ్ ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతాన్నావన్నారు. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు.. రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు.. నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు.. కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా రాజేందర్.. కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే.. వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్నది ఈటల రాజేందర్ కాదా అని ప్రశ్నించారు.నువ్వే కదా దొంగలకు సద్దులు మోసింది రాజేందర్.. అప్పుడే మర్చిపోయావా?హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే.. చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా? కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా,మోదీకి పిర్యాదు చేశారా? ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ..ఈటలకు పదవి, పరపతి తప్ప..తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదు..రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో... ఎస్సీ,ఎస్టీ,బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలన్నారు.అంగీ మార్చినా, రంగు మార్చినా.. ఎన్ని వేషాలు వేసినా రాజేందర్ ను ప్రజలు నమ్మరు..మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు.. గాడిద గుడ్డు తప్ప..మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీతక్కను లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు



**కూకట్ వల్లి వే 8 (వార్తాప్రభ):** చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే ధ్యేయంగా హనుమాన్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు. అరికెపూడి గాంధీ ఆదేశాల మేరకు జూపల్లి సత్యనారాయణ సూచనలతో, నర్సింలు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేసి కారు గుర్తుకు ఓటు వేయండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు టీ.నర్సింలు,ఎర్రన్న, కాసిమ్ యాదవ్,రవి, జోగారావు, ఆంజనేయులు శ్రీశైలం మహిళలు లలిత,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## తూర్పు తిరిగి దండం పెట్టేది ఎవరు...!?

విశాఖలో కీలకమైన నియోజకవర్గంగా తూర్పు అసెంబ్లీ సీటు ఉంది. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ లో భాగంగా 2009 లో ఏర్పడిన విశాఖ తూర్పు ఇప్పటిదాకా ఒకే పార్టీ చేతిలో ఉంది. ఒక్కరే ఎమ్మెల్యేగా వరసగా గెలుస్తున్నారు. టీడీపీ ఇక్కడ పాగా వేసింది. అలాగే వెలగపూడి రామక్రిష్ణబాబు హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారు. అయానకు తొలి ఎన్నికల్లో నాలుగు వేల దాకా మెజారిటీ వస్తే ఆ తరువాత ఎన్నికల్లఒ ఏకంగా 47 వేల పై దాటి వచ్చింది. 2014లో వచ్చిన ఈ మెజారిటీ ఏపీలోనే రెండవ పెద్ద మెజారిటీగా రికార్డు అయింది. 2019లో సైతం పాతిక వేల ఓట్లకు పై దాటి వెలగపూడి సాధించారు. ఆయన తొలిసారి ప్రజారాజ్యం మీద మిగిలిన రెండు సార్లూ వైసీపీ మీద ఆయన విజయం సాధించారు. ఇపుడు కూడా విశాఖ తూర్పులో వైసీపీ వర్సెస్ టీడీపీగానే పోటీ ఉంది. ఈసారి విశేషం ఏంటి అంటే జనసేన కూడా టీడీపీ కూటమిలో చేరి మద్దతు ఇవ్వడం. దాంతో ఒక విధంగా చూస్తే కనుక పటిష్టమైన స్థానంలోనే ఉంది. ఇక వెలగపూడి మూడు సార్లు నెగ్గారు కాబట్టి సహజంగానే కొంత వ్యతిరేకత ఉందని మొదట్లో భావించినా ఇపుడు దాన్ని అధిగమించి ఆయన ముందుకు సాగుతున్నారు. వెలగపూడికి ప్లస్ పాయింట్ ఆయన అందరికీ అందుబాటులో ఉండే నేత అని. దాంతో పాటు వైసీపీలోని అసంతృప్తి నేతలు అంతా ఈ రోజున టీడీపీలో చేరి ఆయనకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. 2014లో వైసీపీ నుంచి వెలగపూడి మీద పోటీ చేసి ఓడిన వంశీకృష్ణ జనసేనలో చేరారు. ఆయన క్యాడర్ అంతా వెలగపూడికి జై కొడుతోంది. అదే విధంగా 2019లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిన అక్రమాని విజయనిర్మల సైతం టీడీపీలో చేరిపోయారు. ఆమె వర్గం కూడా వెలగపూడి విజయం కోసం పాటుపడుతోంది. ఈ ఇద్దరు నేతలు తూర్పులో బలమైన యాదవ సామాజిక వర్గం నేతలు కావడం విశేషం. ఇక రెండు సార్లు యాదవ సామాజిక వర్గానికి టికెట్లు ఇచ్చిన వైసీపీ ఈసారి ఓసీకి ఇవ్వడంతో ఆ వర్గం గుర్రుగా ఉంది. దాంతో పాటుగా వైసీపీలో ఉన్న నేతల నుంచి ఆ పార్టీ అభ్యర్ధి ఎంవీవీ సత్యనారాయణకు అనుకున్న సహకారం దక్కడం లేదు అని అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయన దాదాపుగా ఒంటరి పోరు సాగిస్తున్నారు అని అంటున్నారు. రెండు లక్షల ఎనభై వేల పై చిలుకు ఓట్లు ఉన్న విశాఖ తూర్పులో బీసీలు నూటికి ఎనభై శాతం ఉంటారు. టీడీపీ వైసీపీ ఇద్దరూ కమ్మ సామాజిక వర్గానికే టికెట్లు ఇచ్చినా బీసీలు మాత్రం టీడీపీ పట్ల ఆకర్షితులు కావడం విశేషం. అంతే కాదు వైసీపీ లో గత అయిదేళ్ల పాటు సాగిన మూడు ముక్కలాట పోరుని ఆ పార్టీ చక్కదిద్దలేక పోయింది. దాని ఫలితంగా తూర్పులో బలంగా ఉన్న వైసీపీ ఇపుడు ఇబ్బందులు పడుతోంది అని అంటున్నారు. హెూరా హెూరీ పోరుగా సాగనున్న విశాఖ తూపులో ఎవరు విజేత అన్నది మాత్రం చెప్పలేమని అంటున్నారు. అయితే వైసీపీ తో పోలిస్తే టీడీపీ సేఫ్ జోన్ లో ఉందని అంటున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాతనే తూపు తిరిగి దండం పెట్టే నేత ఎవరో తెలుస్తుంది అని అంటున్నారు.

## ఫ్యాన్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు



**జగ్గయ్యపేట మే 8 (వార్తప్రభ)**మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని తద్వారా జనహృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మరొకసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని 16వ వార్డు చెరువు బజార్ నందు ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి గారు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అధికార దాహంతో ఉన్న చంద్రబాబు అమలకు సాధ్యం కానీ అనేకమైన పథకాలను అమలు చేస్తానని మోసపూరిత మేనిఫెస్టోను రూపొందించి మరోసారి ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నాడని దానిని ప్రజలందరూ నమ్మవద్దని అన్నారు. గతంలో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు ఒక్కటి కూడా అమలు చేయకుండా ఆన్లైన్లో సైతం మేనిఫెస్టోను కనిపించకుండా చేసిన ఘనుడు అని అన్నారు. కాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చెప్పిన హామీలతో పాటు చెప్పనివి నూటికి నూరు శాతం అమలు చేసి మరలా కొత్తగా ప్రజా మేనిఫెస్టోను రూపొందించి మరొకసారి సంక్షేమ పాలనను అందించనున్నారని తెలిపారు. ఐదేళ్లలో ప్రతి ఇంటికి మేలు జరిగితేనే మే 13న జరిగే ఎన్నికల్లో తమకు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అబద్ధపు హామీలతో మోసపోయింది చాలు

**జగ్గయ్యపేట మే 8 (వార్తప్రభ)** గతంలో చంద్రబాబు ఎన్నికల సమయంలో



ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని మరోసారి ప్రజలను మోసగించడానికి సూపర్ సిక్స్ పథకాలంటూ వస్తున్న వారిని నమ్మొద్దని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సోదరి బేబి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 22వ వార్డు నాగమయ్య బజారు నందు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను విజయాన్ని కాంక్షిస్తూ ఉదయభాను కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను సోదరి బేబీ , కుమార్తె పద్మ ప్రియాంక , కోడలు కావ్య, మేనల్లుడు ప్రతీక్ ( బిన్ను) పలువురు మహిళా నేతలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ మేరకు మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీగా కేశినేని ఎంపీ నాని ని, ఎమ్మెల్యేగా సామినేని ఉదయభాను ని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి మరొకసారి గెలిపించాలని అభ్యర్థించారు.

# రేపల్లె సిగ్మెంట్ ప్రజాతీర్పు డాక్టర్ గణేష్ కే

## మోపిదేవి బ్రదర్స్ కృషి ప్రశంసనీయం

- ఆయా పథకాల లబ్దీదారులే వై.కా.పార్టీకి ఊపిరి...
- డాక్టర్ ఈవూరు గణేష్ చరిత్ర తిరగరాయబోతున్నట్లు వార్తాప్రభ నిష్పాక్షిత సుదీర్ఘ సర్వేలో అగుపించిన ప్రజా ఉత్సాహం...



**చెరుకుపల్లి మే 8 ( వార్తాప్రభ ప్రతినిధి ) :-** కంచంలో వడ్డించిన భోజనాన్ని ఆరగించిచున్న సమయమందు కొవ్వెక్కి ఎగిరి కాలితో తన్నితే ఎంత ఘోర పాపమెంటాడుతుందో.... సకల కులాలు వారికి చిన్న కుటుంబం ధనిక కుటుంబం అంటూ తారతమ్యం లేకుండా గత ఎన్నికల వేళయందు వై.యస్.ఆర్.కాంగ్రేస్ పార్టీకి ఓటు వెయ్యని వారికి కూడా మాటతప్పని మడమ తిప్పని రీతిలో ఆర్థికంగా అనేక పర్యాయాలు ఆటంకాలు ఎదురైనను ఎంతో ధైర్యసాహసోపేతంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఆయా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా అహర్నిశలుగా విశేష కృషి చేసిన మహెూన్నతులు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల వేళయందు ఓటు వేయకుండా ఆదమరిస్తే అంతే పాపపీడిత వెంటాడుతుందని రేపల్లె నియోజకవర్గం ఓటరు మహాశయులు వారి వారి మనస్సులో ఇమిడి ఉన్న మాటను కరాఖండిగా వెల్లబుచ్చుచున్నారు. వివరాల్లోకి వెళ్ళితే ఈనెల 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా జరిగే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం నుండి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ బలపరిచి బరీలో దింపిన సర్వమత క్షేమంకరులైన డాక్టర్ ఈవూరు గణేష్ ని తిరుగులేని మెజారిటీతో గెలిపించటానికి ఊరు వాడ ప్రజలు ఏకతాటిపైయై చిత్తశుద్ధితో కంకణం కట్టుకొని సిద్ధంగా ఉన్నారని బాహ్యంగానే వినిపిస్తున్న ప్రజావాణి. డాక్టర్ గణేష్ ఎదుగుదలను ఓర్వలేక రాజకీయంగా బతకనేర్చిన రాబందులు ప్రొదస్థమానం కావాలని పనిగట్టుకొని నానా విధాలుగా వేవోఓ పుల్లింగాలు వెదజల్లి కాలయాపనతో చంకలు కొట్టుకుంటున్న నయగార సంగతిని పైన దేవుడు గమనించటంతో పాటు అనునిత్యం ప్రజలు గమనిస్తున్నారని , అట్టి వక్రబుద్ధిత్వం ఉన్న వారికి నేడు కాలం వారికి అనుకూలంగా ఉండవచ్చు ....ఏదోక రోజున కాలం విడిచికొట్టినప్పుడు అంతకంతకు తగిన గుణపాఠానికి బాధ్యులు కాగలరని ప్రజలు ఘాటుగా స్పందిస్తూ హెచ్చరించుచున్నారు. భగవంతుని చల్లని దీవెనలతో మరలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఉంటేనే యావన్మంది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురౌవకుండా నాలుగు కాలాలపాటు మూడు పువ్వులు ఆరు కాయలుగా నిత్యం ఏ దిగులు చింత లేకుండా నిండుకుండలా కళకళలాడుతూ ప్రజలు బ్రతకటానికి ఏ ఢోకా ఉండదని ఓటర్లు విశ్వసిస్తున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల కురుక్షేత్రమందు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి ప్రజా ఆదరణ కరువైనదని ముందే పసిగట్టిన తెలుగుదేశం పార్టీ కుళ్ళు కుతంత్రాలతో మెదులుతూ అధికార దాహార్తి కోసం శతవిధాలా పోకులాడి సవాలక్ష పార్టీలను కలగలుపుకొని కూటమి తోడుగా ఏలాగైనా అధికార పీఠాన్ని కైవసం చేసుకొనే ఆరాట తపనతో నర్రంలేని నాలుకను మంచి చెడు ఆలోచన లేకుండా ఎడా పెడా ఉపయోగించి నోటికొచ్చిన కల్లబొల్లి మాటల వాగ్దాటితో మునుపెన్నడూ చూడని దిగజారుడు తత్వంతో సమ సమాజం సిగ్గు పడేవిధంగా నవ్వులు పాలౌవుతున్నను బేఖాతరు చేస్తూ సిగ్గు లజ్జా లేకుండా ఓటర్లను కాళ్ళావేళ్ళా పడుతూ తెలుగుదేశం పార్టీ అర్జిస్తున్న తీరు వర్ణనాతీతం. డాబుసరి తనంతో ఎవరెన్ని పన్నాగములు పన్నినా అంతా నిరూపయోగమేనని... ఓటర్లు మదిలో మహానుభావుడు జగన్మోహన్ రెడ్డి పెనవేసుకొని పాతుకుపోయారని...ఆ పదిలత్వాన్ని తప్పించటం చాలా కష్టసాధ్యంతో కూడుకున్న వ్యవహారమని , ఓటరుకు ఎన్ని అవమానాలు , ఆటంకాలు, బెదిరింపులు ఎదురైనను వారి వారి కుటుంబాలు పచ్చగా ఉండటం కోసం ఓర్పుగా సమయాత్తంతో చాకచక్యంగా వ్యవహరిస్తూ కళ్ళు మూసుకున్నా, కళ్ళు తెరసి చూసిన జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను గూర్చి అనుక్షణం పదే పదే నెమరువేసుకుంటూ ఆరునూరైనా ఆ పరమాత్ముని శతమానం భవతి శతాయుస్మృతే అని అభయహస్త వరదానంతో అనుకూలించిన వాతావరణం తోడుగా అదృష్టం తట్టివచ్చి తుదకు ప్రజా అమూల్యమైన ఆశీస్సులతో నెగ్గేది డాక్టర్ ఈవూరు గణేషేనని వారి వారి ఆత్మ భరోసాను ప్రజలు నిర్మోహమాటంగానే వ్యక్తపరుస్తున్నారు.

## ఇన్నిమెట్లెక్కి ఓట్లడిగిన అభ్యర్థి మీరే..అలసి సొమ్మసిల్లి పోయి మడత మంచంపై పోతిన

- పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన రాముకు సమస్యల నివేదన
- టైనర్ పేట కొండపై బ్యాటరీ టార్చ్ ప్రచారం





**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ ఎన్నికల బరిలో ఎంతో మంది పెద్ద మనుషులున్నారు...కానీ వందల మెట్లెక్కి కొండ ప్రాంతంలో ఓట్లడిగిన అభ్యర్థి మీరే అన్నా, అంటూ కొండ ప్రాంతవాసులు పోతిన వెంకట రామారావు ని అభినందించారు. అలసి సొమ్మసిల్లి పోయిన పోతిన రాముకి తమ పేదరికపు మడత మంచాన్ని చేదతీరమని ఆశ్రయం ఇచ్చారు. తరువాత కొంతప్రాంత ప్రజలు తమ సమస్యల్ని నివేదించారు. విజయవాడలో బుధవారం జైభారత్ నేషనల్ పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి టైనర్ పేట, టి.హెచ్.ఎం.ఎస్. స్కూలు కొండ ప్రాంతం, ఆలీ నగర్ ప్రాంతాల్లో బ్యాటరీ టార్చ్ ప్రచారం చేశారు. టైనర్ పేటలో కొండపైకి మెట్లెక్కి, చిటారుకు చేరిన పోతిన రాముకు అక్కడి కొండప్రాంత వాసులు తమ తాగునీటి సమస్యల్ని ఏకరువు పెట్టారు. ఇక్కడ రెండు రోజులకోసారి అర్ధరాత్రి తాగునీటిని అందిస్తున్నారని, అది కూడా కలుషితంగా పురుగులు వస్తున్నాయని మహిళలు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోతిన రాము, అక్కడి తాగునీటిని బాటిల్ లో తీసుకుని, నీటి పరీక్షకు పంపుతామన్నారు. దీనిపై 48 గంటల్లో స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే, జైభారత్ సమస్య పరిష్కారానికి ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ ప్రచారంలో పోతిన రాముతోపాటు పైలా శ్రీనివాస్, జాతీయ కార్మిక నాయకులు బూరాడ యజ్ఞ నారాయణ, జైభారత్ రాష్ట్ర కోఆర్డినేటర్ పసుపుల సుబ్బారాయుడు, బెజవాడ నాని, చింతాడ వెంకటేష్, రాయన మణి, కూనిపిల్ల వేణు, ముక్కామల భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**వందల మెట్లెక్కి ప్రచారం – సొమ్మసిల్లి పడిపోయిన పోతిన రాము** విజయవాడ వన్ టౌన్ లోని టైనర్ పేటలో కొండ మెట్లెక్కి శిఖరాగ్ర ప్రచారం చేసిన పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు, మెట్లు దిగి వస్తుండగా, సొమ్మసిల్లి పడిపోయారు. అక్కడే ఆయనను కాసేపు పడుకోపెట్టి, ఉపచారాలు చేసిన అనంతరం పోతిన రాము ప్రచారాన్ని తిరిగి కొనసాగించారు. నగరానికి ప్రధాని మోదీ వచ్చి ప్రచారం చేయడాన్ని జైభారత్ స్వాగతిస్తూనే, వచ్చి ఏం సాధించారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ కు ఎంతో ముఖ్యం అని ప్రత్యేక హెూదా, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, నిర్దిష్ట రైల్వే జోన్ సమస్యల్ని పరిష్కరించని కేంద్ర నేతలకు ఇక్కడ తిరిగే నైతిక హక్కు లేదన్నారు.

## మంచి చేశాం మళ్ళీ వస్తాం



**జగ్గయ్యపేట మే 8 (వార్తప్రభ)**గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి కుల మత ప్రాంత పార్టీలకతీతంగా మంచి చేశామని యువ నాయకులు ప్రసాద్ బాబు అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం, మల్కాపురం గ్రామం నందు ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను గెలుపుని కాంక్షిస్తూ యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ , మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ చిన్న ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుతోనే విజయవాడ నగరాభివృద్ధి సాధ్యం

### యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ అప్పికట్ల జవహర్ ఇంటింటి అలుపెరగని ప్రచారం





**విజయవాడ పశ్చిమ మే 8 : (వార్తా ప్రభ ప్రతినిధి )**ఎన్డీయే కూటమి తరుపున విజయవాడ ఎంపీగా పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని)ని ,విజయవాడ పశ్చిమ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వై సుజనా చౌదరి గెలుపుతోనే విజయవాడ నగరాభివృద్ధి సాధ్యమని యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ అప్పికట్ల జవహర్ ప్రచారం నిర్వహించారు. బుధవారం ఉదయం 46, 47 డివిజన్ల పరిధిలోని కొండ ప్రాంతంలోని అడ్డరోడ్డు, భీమన వారి పేట, లంబాడి పేట ,మసీదు స్ట్రీట్,టీఎంహెచ్ హై స్కూల్, టేనర్ పేట తదితర ప్రాంతాల్లో జవహర్ నాయకత్వంలో పెద్ద సంఖ్యలో క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ సోదరీ సోదరీమణులు ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్డీయే కూటమి విజయవాడ ఎమ్ పి గా కేశినేని శివనాధ్ (చిన్ని),పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా సుజనా చౌదరి గెలుపు కోసం జవహర్ అలువురగని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అప్పికట్ల జవహర్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాని కావడం, అలాగే రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తధ్యమని అన్నారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి లను గెలిపించడం ద్వారా విజయవాడ నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి వీలవుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు చారిత్రక అవసరమని జవహర్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల జవహర్ వెంట ప్రచారంలో తెలుగుదేశం నాయకులు ఎస్ కే సాదిక్, వంగూరి చంటి, ఎస్కే సాహేరా, ఎస్కే సుభాని, ఎస్ కే షాకీరా, ఎస్కే నన్ని ,బిజెపి నాయకులు మరడాని జేజి బాబు , ఎస్కే నౌషీన్, ఎస్కే సుమియా, ఎస్.కె జూనెద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వం తోనే కాపుల అభివృద్ధి సంక్షేమం సాధ్యం - డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి





**కనిగిరి మే 8 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ నందు బుధవారం కాపునాడు అధ్యక్షులు డాక్టర్ ఆర్ రామానాయుడు అధ్యక్షతన కాపునాడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కనిగిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ కాపులకు టిడిపి ప్రభుత్వంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని, జగన్ ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని టిడిపి ప్రభుత్వంలోనే కాపుల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు, జనసేన కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు, కాపు నేతలు వాకా సత్యనారాయణ, మద్దిశెట్టి రవీంద్ర, పాలపర్తి వెంకటేశ్వర్లు తదితర కాపు సోదరులు పాల్గొన్నారు.

## జగన్ ను గద్దె దించాలి చంద్రబాబు అసెంబ్లీకి పంపించాలి-కేశినేని జానకి లక్ష్మీ

- మహిళలతో మాటామంతీ కార్యక్రమంలో పాల్గొన్న బొండా సుజాత



**విజయవాడ పశ్చిమమే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అభివృద్ధి చేసే నాయకుడు కాదని విధ్వంసం చేసే రాక్షసునికి ఓటేసి ఐదేళ్లుగా శిక్ష అనుభవిస్తున్నాం. అందుకే ఈ ఎన్నికల్లో జగన్ ను గద్దె దించి, చంద్రబాబు ను అసెంబ్లీకి పంపించాలని కేశినేని జానకి లక్ష్మీ పిలుపునిచ్చారు. ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణులు కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత 33వ డివిజన్ సత్యనారాయణ పురం, 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ మహిళలతో మాటా మంతీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం, నిరుద్యోగులకు ఉద్యోగం లేదు, సురక్షిత తాగునీరు లేదు, వ్యవసాయానికి సాగునీరు లేదు, అసమర్ధ నాయకుడైన జగన్ ని అధికార పీఠం నుంచి దించి.. రాష్ట్రాన్ని బాగు చేసే సమర్ధవంతమైన చంద్రబాబు నాయుడ్ని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ స్థానిక డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1,128 సీ-విజిల్ ఫిర్యాదుల పరిష్కారం

● జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు సీ-విజిల్ ద్వారా 1,131 ఫిర్యాదులురాగా 1,128 ఫిర్యాదుల పరిష్కారం పూర్తయిందని.. మిగిలినవి పురోగతిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ) తదితర మార్గాల ద్వారా మొత్తం 2,867 ఫిర్యాదులు రాగా 2,782 ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ పూర్తయిందని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని వివరించారు. ఓటరు హెల్ప్‌లైన్ (1950) ద్వారా 571 ఫిర్యాదులు రాగా 571 ఫిర్యాదుల పరిష్కారం పూర్తయిందన్నారు. ఎన్‌జీఎస్‌పీ ద్వారా 911 ఫిర్యాదులు రాగా 840 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. అదే విధంగా వాట్సాప్ నంబరు (9154970454) ద్వారా 48 ఫిర్యాదులు రాగా 46 ఫిర్యాదులు, కాల్ సెంటర్ (0866-2570051) ద్వారా 27 ఫిర్యాదులు రాగా 27 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎస్) ద్వారా 87 ఫిర్యాదులు రాగా 82 ఫిర్యాదులను, సీఈవో మెయిల్స్ ద్వారా 16 ఫిర్యాదులు రాగా 14 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో మీడియా మానిటరింగ్ ద్వారా 76 అంశాలకు సంబంధించి 74 అంశాలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి నాణ్యతతో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

# చంద్రబాబు హామీలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

- మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట మే 8 (వార్త ప్రభ)**పట్టణం లోని 24,30 వ వార్డుల యందు వైఎస్ఆర్సీపీ ప్రచారం లో మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ గత మానిఫెస్టో (2019-2024) చూపించి ఇవి చేశాం రాబోయే మానిఫెస్టో లో ఇచ్చినవి చేస్తామనే నమ్మకం ఉంటేనే మాకు ఓట్ వేయండి అని అడిగే దమ్మున్న లీడర్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, ఇంతక ముందు చేసినవి ఏదైనా చూపించి, నిరూపించి ఓట్లు అడగాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను చైర్మన్ హెచ్చరించారు, మేము జగ్గయ్యపేట లో గత 5 సంవత్సరాలు గా జగ్గయ్యపేట లో మంచి చేశామని, మళ్ళీ వస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట నియోజక వర్గ వ్యాప్తంగా ఏటు వెళ్ళిన మాకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని , సామినేని ఉదయ భాను జగ్గయ్యపేట చరిత్ర లోనే అత్యధిక మెజార్టీ తో గెలిచే అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయని, ప్రజలుకు అందిన సంక్షేమం చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని దానికే ఉదాహరణ గా వృద్ధులను పెన్షన్ కోసం ఎండలో ఎదురుచూసేలా చేస్తున్నాయని, 13 వ తారీఖు మరోసారి బుద్ధి చెప్పటానికి సిద్ధం గా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సాదుపటి రాజు, పందుల రోశయ్య, బూత్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి- కలెక్టర్



**మచిలీపట్నం మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈనెల 13వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థులు గాని ఇతరులు గాని వారికి సంబంధించిన ఎన్నికల రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రింట్ మీడియా (వార్తాపత్రికల)లో ఈనెల 12, 13 తేదీలలో ప్రచురించే ముందు తప్పనిసరిగా ఎంసీఎంసి నుండి ముందస్తు అనుమతి పొందాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈనెల 12, 13వ తేదీలలో వార్తాపత్రికల్లో (ప్రింట్ మీడియాలో) ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లేదా ఎవరైనా సరే ఎన్నికల రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రచురించుకోవాలంటే రెండు (2) రోజులు ముందుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ) ని సంప్రదించి దరఖాస్తులు అందజేసి వారికి కావలసిన అనుమతులు ముందస్తుగా పొందాలని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. అలాగే వార్తాపత్రికలు( ప్రింట్ మీడియా) యాజమాన్యం కూడా ఈ విషయం గమనించి వారి పత్రికలలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల, ఇతరుల రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రచురించే ముందు తప్పనిసరిగా ఎం సి ఎం సి నుండి పొందిన అనుమతి ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించిన తర్వాతనే వారి పత్రికలలో ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. కావున పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతరులు తమ రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతులు పొంది జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతరులను జిల్లా ఎన్నికల అధికారి కోరారు.




నూజివీడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొలుసు పార్ధసారథి విజయం సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ పార్ధసారథి ని కలిసిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర యువజన నాయకులుఆలా వీరూ యాదవ్, నున్న భూషణ్ యాదవ్,పాకనాటి హరి కృష్ణ యాదవ్,పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ (ఫిరంగి పురం)మరియు వరుణ్ యాదవ్ తదితరులు **-వార్తా ప్రభ, నూజివీడు**

# మా లక్ష్యం రాష్ట్రంలో 175/175 సాధించడమే

● రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు





**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కుట్రలతో ఎన్ని కూటములు కట్టినా.. ప్రజల చల్లని దీవెనలతో 175 స్థానాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 1వ డివిజన్ గుణదల షిర్డీసాయి నగర్లో బుధవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ఉద్ధంటి సునీత, నాయకులు కొండా మహేశ్వర్ రెడ్డి, వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వాన్ని ప్రజల గడప వద్దకు చేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు అపూర్వ రీతిలో మద్దతు పలుకుతున్నారని మల్లాది విష్ణు అన్నారు. తెలుగుదేశం హయాంలో అవినీతి, మోసాలు మాత్రమే ఉండేవని.. కానీ ఈ ప్రభుత్వం సంక్షేమం, సాధికారత దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

## ఐదేళ్లలో అక్షరాల రూ. 47.35 కోట్ల సంక్షేమం

కుటుంబంలో ప్రతి వ్యక్తి ఏదో ఒక ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందేలా రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. పిల్లలకు అమ్మఒడి నుంచి అవ్వాతాతలకు పింఛన్ వరకు అన్ని వయస్సుల వారికి అండగా నిలుస్తున్నట్లు చెప్పుకొచ్చారు. డివిజన్లో వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా ప్రతి నెలా 1,916 మందికి ఇంటి వద్దకే ఠంఛన్ గా పింఛన్ అందజేయడం జరుగుతోందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 2,166 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 6.02 కోట్లు., అమ్మఒడి పథకం ద్వారా 1,794 మంది తల్లులకు రూ. 5.69 కోట్లు., చేదోడు ద్వారా 152 మందికి రూ. 31.60 లక్షలు., ఈబీసీ నేస్తం ద్వారా 100 మందికి రూ. 24 లక్షలు., జగనన్న విద్యాదీవెన ద్వారా 967 మందికి రూ. 2.66 కోట్లు., వసతి దీవెన ద్వారా 867 మందికి రూ. 94.32 లక్షలు., కాపు నేస్తం ద్వారా 266 మందికి రూ. 91.95 లక్షలు., సున్నావడ్డీ పథకం ద్వారా 2,830 మందికి రూ. 1.10 కోట్లు., వైఎస్సార్ చేయూత ద్వారా 754 మందికి రూ. 2.99 కోట్ల సంక్షేమాన్ని డివిజన్ ప్రజలకు అందజేసినట్లు చెప్పారు. ఆ పథకాలకు పేర్లు మార్చినంత మాత్రాన చంద్రబాబుకు అవకాశం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్న విషయాన్ని తెలుగుదేశం నేతలు గ్రహించాలన్నారు.

## గుణదల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం గుణదల ప్రాంతాన్ని పూర్తి నిర్లక్ష్యానికి గురిచేసిందని మల్లాది విష్ణు విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతానికి కొత్త కళ వచ్చిందన్నారు. ప్రధానంగా ప్రశాంత్ కాలనీ నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వరకు రూ. కోటి 27 లక్షలతో రహదారులను నిర్మించినట్లు వెల్లడించారు. హనుమాన్ నగర్లో రూ. 25.29 లక్షలతో రోడ్లను నిర్మించడంతో పాటు రూ. 18 లక్షలతో టీచర్స్ కాలనీ రోడ్డు., రూ. 20 లక్షలతో ఆదర్శ్ కాలనీ రోడ్డు., రూ. 13.97 లక్షలతో బృందావన్ కాలనీ రోడ్డు., రూ.14.50 లక్షలతో పృథ్వి ఎంక్లేవ్ రోడ్డును నిర్మించినట్లు చెప్పారు. ప్రజల అవసరాల దృష్ట్యా.. బుడమేరుపై ఐరన్ బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రామకృష్ణాపురం నుంచి వచ్చు వాహనాలు దావుబుచ్చయ్యకాలనీ మీదుగా నేరుగా ఇన్నర్ రింగ్ రోడ్డును చేరుకునే విధంగా రహదారులను మెరుగుపర్చడం జరిగిందన్నారు. ఆర్.ఓ.బి.కి సంబంధించి ఇప్పటికే రూ. 12.50 కోట్ల నిధులతో భూసేకరణను పూర్తిచేసినట్లు మల్లాది విష్ణు చెప్పారు. సర్వే కూడా పూర్తికాగా.. మరో 2, 3 నెలల్లో పనులు ప్రారంభం అవుతాయన్నారు. అలాగే ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా రూ.16.63 లక్షలతో ఈ ప్రాంతంలో మూడు పవర్ బోర్లను ప్రారంభించుకున్నట్లు వెల్లడించారు. సుమారు 30 వేల మంది జనాభాకు సరిపడా గుణదలలో రూ.32.59 కోట్ల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ లైన్ పనులకు ఇటీవల భూమిపూజ చేసుకోగా.. పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అలాగే గుణదల, పాయకాపురం, అజిత్ సింగ్ నగర్ ప్రాంత ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం రూ. 84.73 కోట్లతో వాంబేకాలనీలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కూడా నిర్మించనున్నట్లు చెప్పారు. కనుక కూటమి నేతలు ఎన్ని పొర్లుదండాలు పెట్టినా.. చంద్రబాబుకు మరో అవకాశం ఇవ్వటానికి ప్రజలు ఏమాత్రం సిద్ధంగా లేరన్నారు. 2009 లో ఏవిధంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి రెండోసారి పాలనపగ్గాలు చేపట్టారో.. అంతకు మించి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 175 స్థానాలలో విజయదుందుభి మ్రోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి.. వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆళ్ల ప్రసాద్ రెడ్డి, ఉద్ధంటి సురేష్, కొలకలేటి రమణి, మండాది వెంకట్రావు, వేణు, మురళి, నాగరాజు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట మే 8 (వార్తప్రభ)**మే 13న జరగనున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జగ్గయ్యపేట నియోజకవర్గంలో జగ్గయ్యపేట పట్టణంలో 8వ వార్డు 70వ బూత్ తొర్రగుంటపాలెంలో అదేవిధంగా జగ్గయ్యపేట మండలం షేర్ మొహమ్మద్ పేట క్రాస్ రోడ్డులో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య ఇంటింటికి వెళ్లి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టిడిపి పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 నిరుద్యోగ భృతి, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు, ప్రతి రైతుకు యాట 20,000 ఆర్థిక సాయం, ప్రతినెల అవ్వతాతలకు 4000 రూపాయలు పెన్షన్ పథకాలు, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ సూపర్ సిక్స్ పథకాల వివరాలను తెలియజేస్తూ మే 13వ తేదీ జరగబోవు ఎన్నికలలో మీ పవిత్రమైన,అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు ముద్రించి అత్యధిక మెజార్టీతో నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిగా, కేశినేని శివనాథ్ (చిన్ని) ని ఎంపీగా,శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అను నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని ప్రార్థించారు. అందుకు ప్రజలు పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 54 వ,డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ అర్షద్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుల ఎన్నికల ప్రచారం

- మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత మాది
- మమ్మల్ని గెలిపించే బాధ్యత స్వీకరించండి
- కేశినేని నాని తనయ శ్వేత, పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే ఆషిఫ్



**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మీ సమస్యలు పరిష్కరించే బాధ్యతలు మాది... మమ్మల్ని గెలిపించే బాధ్యతలు స్వీకరించండని విజయవాడ వైసీపీ ఎమ్ పి అభ్యర్థి కేశినేని నాని తనయ శ్వేత, పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. సీవీఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో రామరాజ్య నగర్ పరిధిలో శివశక్తి నగర్ లోని సాయి అమరావతి హైట్స్,అస్త్ర అపార్ట్మెంట్, విఘ్నేష్ హైట్స్ ల్లో వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం పై ప్రాంతాల్లో పర్యటించారు. సాయి అమరావతి హైట్స్ లో ఆత్మీయ సమావేశంలో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని, రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న పార్టీ వైసీపీ కి మరోసారి పట్టం కట్టాలని కోరారు. స్థానికులు తాము తాగునీటి సమస్య, పక్కా రోడ్లు లేకపోవడంతో తాము పడుతున్న ఇబ్బందులు వివరించారు. బుడమేరు మురుగు వల్ల దోమకాటు తో అల్లాడుతుంటే ఇంతవరకు ఎవ్వరూ పట్టించుకోలేదని వివరించారు. 54 వ,డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ ఆర్షద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత సాయి అమరావతి హైట్స్ అసోసియేషన్ నాయకులు వైసీపీ నాయకులకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సాయి అమరావతి హైట్స్, అస్త్ర అపార్ట్మెంట్, విఘ్నేష్ హైట్స్ అసోసియేషన్ లు ప్రతినిధులు పాల్గొన్నారు.



# సైకిల్ ఎక్కబోతున్న సాంబ

## అధికార పార్టీలో ఆర్యవైశ్యులకు విలువ లేదని ఆరోపణ



**జగ్గయ్యపేట మే 8 (వార్తా ప్రభ)** పట్టణంలోని 19వ వార్డుకు చెందిన అధికార వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ నూకల సాంబ వైయస్ఆర్సీపీ పార్టీకి బుధవారం రాజీనామా చేసి గురువారం తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలో ఆర్యవైశ్యులకు విలువ ఇవ్వడం లేదని. ఆరు సంవత్సరాలుగా పార్టీ కోసం ఎంతో కష్టపడ్డా తనకు సరైన విలువ ఇవ్వడం లేదని అందువల్ల మనస్థాపం చెంది సొంత పార్టీ అయినా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. పార్టీలో ఉన్న ఇంకొంతమంది ఆర్యవైశ్యులు ఇదే బాటలో నడవనున్నట్లు తెలుస్తుంది. మరియు ఇంకా కొంతమంది కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీతో మంతనాలు జరుపుతున్నారని. వారు కూడా త్వరలో పార్టీ మారే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు.





నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో భారీ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్ధసారధి మరియు వారి సతీమణి కమల లక్ష్మి **-వార్తా ప్రభ, నూజివీడు**

# ప్రతీ పోలింగ్ కేంద్రం నకూ ఒక అదనపు " ఓ .పీ .ఓ "ను కేటాయించండి.

అత్యవసర సమయం లో పోలింగ్ సజావుగా జరగడానికి వీరి అవసరం ఉంది .

ఎన్నికల ప్రధాన అధికారి కి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి )**ప్రతీ పోలింగ్ కేంద్రానికి అదనంగా మరో "ఓ. పీ. ఓ. "ను అదనంగా నియమించాలని చేయాలని అత్యవసర సమయం లో , వేసవి కాలం, పోలింగ్ అధికారుల ఇతర అవసరాలకోసం రిలీవర్ గా వీరు ఉపయోగ పడతారని ప్రధాన ఎన్నికల అధికారి కి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దాదాపు 48గం. ల సమయం పోలింగ్ విధుల్లో కొనసాగే క్రమం లో వేసవి కాలం,అనారోగ్యం,ఇతర అవసరాల కోసం రిలీవర్ ను కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ , పార్లమెంట్ కు ఒకే సమయంలో జరగడం ఉద్యోగులకు కొంత వత్తిడి ఉంటుంది అని ఈ క్రమంలో అదనంగా ఒక" ఓ. పీ. ఓ. ను కేటాయించి ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరగడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పత్రిక పఠనం మంచిది!



చదవాలి పత్రికలు
ప్రతి రోజూ పిల్లలు
విశ్వ వ్యాప్త వార్తలు
తెలియాలి కోకొల్లలు
మన చుట్టూ జరిగే
విషయాలు ఎరగాలి
అన్నింటా మనమే
ముందుడగు వేయాలి
లోక జ్ఞానము లేక
ఢీలా పడకూడదు
హైరానా పడి పడి
ఇల మోసపోరాదు
పత్రికల పఠనమే!
పెంచేను జ్ఞానమే!
తప్పకుండా మనము
చదవాలి దినదినము

**-గద్వాల సోమన్న**
9966414580

# వైసీపీలో తీర్థం పుచ్చుకున్న తెలుగు తమ్ముళ్లు



**విస్సన్నపేట,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలు వైసిపి సీనియర్ నాయకులు గంటల నాగాచారి సారధ్యంలో వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తిరువూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ చేతుల మీదుగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# గొడవరు లో వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారం



**కంకిపాడు,మే 8 (వార్తాప్రభ) :** మండలంలోని గొడవరు గ్రామంలో బుధవారం గ్రామ వైసీపీ నాయకులు వైసిపి పెనమలూరు నియోజకవర్గం అభ్యర్థి జోగి రమేష్, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిని గెలవాలని ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పిస్తూ ఫ్యాన్ గుర్తుకి ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ నిర్మల జ్యోతి, వైసీపీ నాయకులు కాగిత రమేష్, రామసీయుడు, కలపాల సురేష్, చుండూరి మోహన్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సెబ్ దాడులలో 300 మద్యం బాటిల్స్ స్వాధీనంబీ ఒక ఆటో సీజ్



**జగ్గయ్యపేట,మే 8 (వార్తాప్రభ) :** సెబ్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిపిన దాడులలో భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నామని సెబ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణిక ఠ రెడ్డి తెలిపారు. కోదాడ నుండి షేర్ మొహమ్మద్ పేట కు ఆటోలో అక్రమంగా 300 మద్యం సీసాలను రవాణా చేస్తున్న పగిడిపర్తి రాము అనే వ్యక్తి నీ రామచంద్రునిపేట గ్రామంలో అరెస్టు చేసి అతని వద్ద నుండి 300 మద్యం బాటిల్స్ ను మరియు ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో జగ్గయ్య పేట సెబ్ స్టేషన్ సిబ్బంది , బోర్డర్ మొబైల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# 13వ వార్డులో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



**జగ్గయ్యపేట,మే 8 (వార్తాప్రభ) :** మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాంసుబ్బారావు ఆధ్వర్యంలో పొట్టా బత్తిన సత్యనారాయణ రమాదేవి దంపతులు మరియు కుటుంబ సభ్యులందరూ తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో పున్నా , లక్ష్మి ఉపేంద్ర రావు భారత జగన్మోహన్, కర్ణాటిరమేష్ , మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సత్యప్రభకు జన నీరాజనం

● రోడ్డు షోకు విశేష స్పందన





**ప్రత్తిపాడు,మే 8 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ,పెద్దనాపల్లి గ్రామంలో నియోజకవర్గం ఎన్ డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వరపుల సత్య ప్రభ రాజా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాన రహదారులపై తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి తనను, శ్రీనివాస్ గెలిపించాలని కోరారు.స్థానిక టిడిపి నాయకులు ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపిల్లి నరసింహ మూర్తి (బుజ్జి ) ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్నికల కో-ఆర్డినేటరు సానా సతీష్ , నియోజకవర్గ జనసేన ఇంచార్జి వరుపుల తమ్మయ్య బాబు,నటులు ఇంద్ర కుమార్ ఎన్ డిఏ కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్‌లో విజయవంతమైన పవన్ కళ్యాణ్ విజయ భేరి

● వేలాదిగా తరలివచ్చిన అభిమానులు ● కూటమిదే విజయం : పవన్ కళ్యాణ్





**హనుమాన్ జంక్షన్, మే 8 (వార్తాప్రభ) :** బౌషత్ ను దిశా నిర్దేశం చేసే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం మధ్యాహ్నం గన్నవరం నియోజకవర్గం లోని హనుమాన్ జంక్ష న్ లో వారాహి విజయ భేరీ బహిరంగ సభ నుండి ఆయన ప్రసంగించారు. ముఖ్యంగా గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్, మచిలీపట్నం పార్లమెంట్ నియోజక అభ్యర్థి వల్లభనేని బాలశౌరి కి విజయం చేకూర్చాలని కోరా రు. గన్నవరం నియోజకవర్గం లో ఎం పి కి మీరు ఓటు వేసుకోండి ఎమ్మెల్యే గా నాకు ఓటు వేయండని వల్లభనేని వంశీ చెప్పే మాటలు జనసెన వీర మహిళలు, జన సేన నాయకులు నమ్మకండి అని అన్నారు. అలాగే వంశీ రెండువేలతో మన ఓట్లు కొనాలని ప్రయంచేస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని ఎవరు వంశీ వలలో పడవద్దని చెప్పారు. జన సేన నాయకులకు కార్యకర్తలకు బాలశౌరి ఒక వరం అని అన్నారు. మృదు స్వభావం కలిగిన బాలశౌరి, ఆత్మగౌరానికి ప్రతీక యార్లగద్ద వెంకట్రా వ్ అని ప్రశంసించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమవ్వవలసిన సభ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. అయినా అభిమానులు మండుటెండలో అలాగే ఉన్నారు. ఈ సభ యువకుల్లో నూతనోత్తేజాన్ని తెచ్చింది. ఈ సభలో పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్, దెందులూరు , నూజివీడు , పెనమలూరు , కూటమి అభ్యర్థులు చింతమనేని ప్రభాకర్, కొలుసు పార్థ సారథి, బోడే ప్రసాద్, గన్నవరం నియోజకవర్గం జన సేన పార్టీ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, తెలుగు దేశం పార్టీ సమన్వయ కర్త ముద్దరబోయిన వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ చుట్టుప్రక్కల గ్రామాలనుండి వీర మహిళలు, జన సేన నాయకులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి తో పాటు గన్నవరం నియోజకవర్గం సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, అన్నపూర్ణ ఏజెన్సీస్ అధినేత నూలు నరసింహారావు, గన్నవరం నియోజకవర్గ టి డి పీ సమన్వయ కర్త ముద్దరబోయిన వేంకటేశ్వరరావు కలసి హనుమాన్ జంక్షన్, పెరికీడు, కే సీతారాం పురం గ్రామాల లో విజయయాత్ర నిర్వహించారు.

# బీసీలు అభివృద్ధి ప్రదాత జగన్ ను మళ్లీ గెలిపిద్దాం..

**రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య**





**మార్కాపురం,మే 8 (వార్తాప్రభ) :** వై. సి .పి. అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం స్థానిక సెవెన్ హిల్స్ ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి మార్కాపురం నియోజకవర్గస్థాయి బీసీ మిత్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య విచ్చేశారు. 2024 మార్కాపురం అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు , మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి , రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మీర్జా షం షేర్ అలి బెగ్, మున్సిపల్ చైర్మన్ కృష్ణ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎల్ పి యాదవ్ తో పాటు, రంగస్వామి గౌడ్ మరియు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ లో ఉన్న డైరెక్టర్లు, పలువురు కౌన్సిలర్లు పలువురు సీనియర్ బీసీ సంఘ బాధ్యులు నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు జరుగుతున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో బీసీల సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని బీసీల అందరినీ చైతన్యపరిచే కార్యక్రమాన్ని చేపట్టారని సభాధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా నిలబడినటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. బీసీలను బ్యాక్వర్డ్ క్లాసెస్ కాదు, బ్యాక్ బోన్ క్లాసెస్ అని తెలిపిన జగన్మోహన్ రెడ్డి ని గుర్తుపెట్టుకుని బీసీ సామాజిక వర్గ సభ్యులందరూ కూడా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట్ రాంబాబు మాట్లాడుతూ తాను మొదటి నుంచి అన్ని వర్గాల ప్రజల యొక్క మంచికి ఆకాంక్షిస్తూ సేవను చేస్తూ వస్తున్నానని భవిష్యత్తులో కూడా తాను గెలిచిన తర్వాత మీ అందరికీ సేవకుడిగా ఉంటానని జగనన్న మాట ప్రకారంగా అందరం ముందుకు ప్రయాణం చేద్దామని రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడుపుకుందామని వచ్చిన బీసీలందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ ఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ తో పాటు పలు ప్రముఖులు పాల్గొన్నారు.

# పునాదిపాడులో బోడే కి పాలాభిషేకం





**కంకిపాడు,మే 8 (వార్తాప్రభ) :** మండలంలోని పునాదిపాడు గ్రామంలో బుధవారం పెనమలూరు నియోజకవర్గం కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పులు, బాణసంచా మోతలతో పూలు జల్లు ఘన స్వాగతం పలికారు. గ్రామాల వీధుల్లో తిరుగుతున్న సేపు మహిళలు హారతులు ఇస్తూ నిరాజనాలు తెలియజేశారు. మహిళలు, నాయకులు జై బోడె, జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం అడ్డా అని, అడ్రస్ లేని వాళ్ళు ఎంతమంది వచ్చినా వారికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పెనమలూరు సమన్వయకర్త ముప్పా రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు రవీంద్ర, దేవినేని రాజా, కాసరనేని కరుణ, అనుమెలు శ్రీను, మద్దాలి రామచంద్రరావు, వెంకటేశ్వరరావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు. కూటమి సభకు వెళ్లిన చిరంజీవి అభిమానులు, కూటమి నాయకులు. మండల కేంద్రమైన కంకిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి, విజయవాడలో నిర్వహించే ప్రధానమంత్రి మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సభకు చిరంజీవి అభిమానులు చిరంజీవి టీ షర్టులతో, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైకు, ఆటో ర్యాలీలతో తరలి వెళ్లారు ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ జెండా ఊపి ప్రారంభించారు.

# గుంటూరు ప్రాంత ప్రజలకు గొప్పసేవలు అందిస్తా..

● స్వతంత్ర అభ్యర్థిని మల్లెల శివపార్వతి



**గుంటూరు,మే 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా అభ్యర్థులు పోటీచేస్తున్న గుంటూరు పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థినిగా మల్లెల శివపార్వతి పోటీలో ఉన్నారు. ఈమె పలు తెలుగు చిత్రాలు, టీవీ సీరియల్స్‌లో నటించి ప్రజలకు చాలా దగ్గరయ్యారు. ఎమ్మెస్సీ చదివిన శివపార్వతి ప్రముఖంగా యూట్యూబ్ ఇన్‌ఫ్లుయన్సర్‌గా సుపరిచితురాలు. చిన్నప్పటినుంచి సామాజిక సేవపట్ల అభిమానం కలిగిన శివపార్వతి తన మిత్రులు, ప్రజలు, అభిమానుల అభ్యర్థనమేరకు గుంటూరు లోక్‌సభ స్థానానికి గుంటూరు కలెక్టరేట్‌లో మార్చి 25న నామినేషన్ దాఖలు చేశారు. మహిళలు అత్యధికంగా గల గుంటూరు నియోజకవర్గంలో వారికోసం ప్రత్యేక ప్రణాళికలను అమలు చేస్తామని శివపార్వతి తెలిపారు. ప్రజల అభిమానానికి, వారికి సేవలందిం చాలనే ఆశయసాధనకోసం తొలిసారిగా తాను ఈ లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్నట్లు శివపార్వతి తెలిపారు. చిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, చిన్నపాటి వర్తకులకు రుణసౌకర్యాలు, గుంటూరుప్రాంతంలో పొగాకు కార్మికులకు సంక్షేమ పథకాలు, మిర్చి రైతులకు మరిన్ని మార్కెటింగ్ సౌకర్యాల కల్పనే ప్రధాన లక్ష్యాలుగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు శివపార్వతి తెలిపారు.ఇప్పటికే ఈ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటన పూర్తి చేశామని, ప్రజల, ఓటర్లు మద్దతుతో తాను విజయం సాధిస్తానని శివపార్వతి ధీమా వ్యక్తం చేశారు. బ్యాలెట్‌లో తనది 27నెంబరు అని, మైక్ గుర్తును కేటాయించారని ఆమె తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న తనకు అందరి మద్దతు అవసరమని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో మైక్‌గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని శివపార్వతి కోరారు.

# డేవిడ్ అనేవ్యక్తి అదృశ్యం..



**జవహర్ నగర్,మే 8 (వార్తాప్రభ) :** ఓ వ్యక్తి ఇంటి నుంచి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ నాగరాజు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆకుల సరిత భర్త డేవిడ్ బాలాజీ నగర్ లోని శ్రీరామ్ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్నారు. ఈ నేల ఒకటవ తేదీ బుధవారం రోజు మధ్యాహ్నం డేవిడ్ (50) గుట్కా కొనడానికి ఇంటి నుండి బయటకు వెళ్లి, ఇప్పటివరకు తిరిగి రాలేదని, అతనికి మతిమరుపు, మద్యం సేవించే అలవాటు ఉందని డేవిడ్ బార్య సరిత తెలిపారు. రెండేళ్ల క్రితం కనిపించకుండా పోయాడని కేసు నమోదు చేసిన 21 రోజుల తర్వాత ఘట్‌కేసర్‌లో గుర్తించామని ఆమె తెలిపారు. తెలిసిన చోట్ల, బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఈ రోజు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అతని ఎడమచేతిపై ఆంగ్లంలో సరిత అనే టాటూ ఉందని తెలిపింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ కూటమి అభ్యర్థులను ఓడించండి - బొర్రా కిరణ్

● పోరాట నగర్, కనిమెర్ల తండా, కీర్తి రాయుని గూడెం, వెదురుబీడం, మైలవరం లో ఎన్నికల ప్రచారం







**మైలవరం,మే 8 (వార్తాప్రభ) :** బీజేపీ బలపరిచిన కూటమి అభ్యర్థులను ఓడించాలని ఇండియా కూటమి బలపరిచిన మైలవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం మండలంలోని పోరాట నగర్, కనిమెర్ల తండా, కీర్తి రాయుని గూడెం,వెదురు బీడం గ్రామాలతో పాటు మైలవరం పట్టణంలో సిపిఎం పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ మతతత్వ బీజేపీ ని తరిమికొట్టాలని,రాష్ట్రంలో,దేశంలో ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థుల ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మైలవరం నియోజక వర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్య లను పరిష్కరించడానికి కృషి చేస్తాన న్నారు.సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా, రైతాంగానికి అండగా ఉంటానన్నారు.స్థానికేతరుల వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి ఏమీ జరగలేదని వనరులు దోచుకోవడానికి స్థానికేతరులు మైలవరం వచ్చి పోటీ చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి పి వి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ,సిపిఎం పార్టీ ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పులు కుప్పగా రాష్ట్రం యువతకు ఉపాధి శూన్యం



**కాకినాడ రూరల్,మే 8 (వార్తాప్రభ) :** జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అప్పులు కుప్పగా తయారయ్యిందని కాకినాడ రూరల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. కరప మండలం కరప గ్రామం, రామకంచి నగర్, పేపకాయలపాలెం గ్రామాలలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారయ్యిందని,యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి,రాష్ట్రాన్ని గంజాయి మయంగా మార్చేసి యువత జీవితాలు నాశనం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే చెందుతుందని నానాజీ అన్నారు.పేద ప్రజలకు అందించే పథకాల పేర్లతో రాష్ట్ర సంపదను దోచుకున్న ఘనత ఈ నాయకులకే చెందుతుందని నానాజీ తెలిపారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పి జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి సంక్షేమం అభివృద్ధి అందించే ప్రభుత్వానికి ఆహ్వానం పలకాలని నానాజీ కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థి బ్యాలెట్ నెంబర్ 6, పార్లమెంట్ అభ్యర్థి బ్యాలెట్ లో 9వ నెంబరు లో గల గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి అధికారంతోనే రాష్ట్రాభివృద్ధి



**కాకినాడ,మే 8 (వార్తాప్రభ) :** కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొండబాబు 29వ డివిజన్ లో పర్యటించి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అందించే సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి గెలుపు చారిత్మాక అవసరం నెలకొందని,యువత భవిష్యత్తు,నవ్యాంధ్రా పురోగతికి తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడం చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఆవశ్యమని తెలిపారు.నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం.. డివిజన్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన కూటమి అభ్యర్థి కొండబాబుకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు బాణసంచా కాల్చి, కొండబాబును పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కొండబాబు మండపాక సుబ్బును ఆత్మీయ ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు అడిగి తన విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరిశీలికులు కేతా శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు అమలకంటి బలరామ్, పినిశెట్టి శ్రీనివాసరావు, సిరియాల రాము, చింతలపూడి రవి, యాల్ల రామకృష్ణ, అనసూరి మాధవరావు, దూల్ల సూరిబాబు, గుండా సూరిబాబు, కరకవలస వీర నాగమణి, గుల్లపూడి మంగ దుర్గ, ఉదయభాను తమ్మన, గంజి గోపి,మండపాక నాగబాబు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ఇలా...! ప్రయాణించేదెలా...?

● మైలవరం నియోజకవర్గంలో మారని రోడ్ల దుస్థితి ● అడుగడుగున గుంటలతో ప్రయాణం నరకప్రాయం






**మైలవరం,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక నియోజకవర్గంలోని మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, విజయవాడ రూరల్ మండలాల్లో కొన్ని ప్రధాన రహదారుల దుస్థితి మారలేదు. అడుగడుగునా గుంటల మయం.రోడ్లు ఇలా ఉంటే ఎలా ప్రయాణించేది అని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.ముఖ్యంగా మైలవరం మండలంలో ని వెల్వడం అడ్డరోడ్డు సమీపంలో లకిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉంది.విచిత్రం ఏమిటంటే ఈ ఆర్ అండ్ బి రహదారిపై లారీలు దిగబడిపోవడం.అలాగే జి. కొండూరు మండలంలోని కందులపాడు నుంచి గణపవరం వరకు జి.కొండూరు నుంచి దుగ్గిరాలపాడు వరకు రహదారి అధ్వాన్నంగా ఉంది. ఈ రహదారులపై పగలంతా ఏదో విధంగా ప్రయాణించినా రాత్రివేళ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి.ఈ రహదా రులపై ప్రయాణించే చాలామంది గాయాలు పాలవుతున్నారు. ఈ రహదారులపై ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనదారులకు నరకం కనిపిస్తోంది.గుంటల రోడ్లలో ప్రయాణించడం వల్ల చాలామంది డిస్క్యున్నుపూస సమస్యలతో బాధపడు తున్నారని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారు లు స్పందించి అద్వానంగా ఉన్న రహదా రులను అభివృద్ధి చేయాల్సిందిగా వాహన చోదకులు,ప్రయాణికులు కోరుతున్నారు.

# సాధారణ ఎన్నికలకు పోలింగ్ సంబంధించి.. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

● జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ..



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. 72-గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం స్థానిక వి కె ఆర్ వి ఎన్ బి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిఓలకు, ఏపీవోలకు పోలింగ్ నిర్వహణలో ముఖ్యాంశాలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ముందు రోజు రిసెప్షన్ సెంటర్ కు సకాలంలో చేరుకోవాలని, ఆలస్యంగా వస్తే రిజర్వులో పెడతారనే అపోహలు వీడాలని, ఆలస్యంగా వచ్చిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు, గర్భవతులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాల అనారోగ్య సమ స్యలు గలవారికి మాత్రమే మినహాయింపు ఉంటుందని, చిన్న చిన్న అనారోగ్య కారణాలతో మినహాయింపు కోరవద్దని సూచించారు. శిక్షణకు వచ్చిన మీరంతా ఎన్నికల సంఘం ఉద్యోగులుగా పరిగణింపబడతారని అన్నారు. ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదవి



అర్థం చేసుకోవాలని కలెక్టర్ సూచిస్తూ, తద్వారా నిబంధనల పట్ల అవగాహన కలిగి పొరపాట్లకు ఆస్కారం ఉండదని, అనవసరమైన మానసిక ఒత్తిడికి గురికాకుండా పోలింగ్ సజావుగా జరుగుతుందన్నారు. పొరపాటు జరిగినప్పుడు అనవసర భయాందోళనలకు గురికాకుండా నిజాయితీగా రిపోర్ట్ చేయాలని, ఉద్దేశపూర్వకంగా పొరపాటు చేస్తే సహించమని, జరిగిన పొరపాటు గురించి థర్డ్ పార్టీ ఫిర్యాదు చేస్తే సమస్యల్లో చిక్కుకుంటారని కలెక్టర్ ఉద్బోధించారు. ప్రిసైడింగ్ అధికారిగా ఏఏ రిపోర్టులు, ఎప్పుడెప్పుడు, ఏ ఫారాల్లో ఇవ్వాలి అనే విషయాలు ముందుగా అవగాహన కలిగి ఉండాలని, ఖచ్చితమైన రిపోర్టులు పంపాలన్నారు. బ్యాలెట్ యూనిట్- వివి ప్యాట్-కంట్రోల్ యూనిట్ లను కనెక్ట్ చేయడంలో సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధతో, బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పోలింగ్ విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియ విజయవంతం గావించుటకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. గుడివాడ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ పి. పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికలకు సంబంధించిన విజ్ఞాపనలు ఫిర్యాదులు చేయవచ్చు :** జిల్లాలో గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏవైనా విజ్ఞాపనలు ఫిర్యాదులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయా నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు శ్రీ నరహర సింగ్ బంగర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. తాను గన్నవరం కేసరపల్లిలో ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల అతిధి గృహంలో బస చేస్తున్నట్లు, విషయ తీవ్రతను బట్టి సెల్ నెంబర్ 871 2693654 సంప్రదించవచ్చని తెలిపారు.

# సీఎం జగన్ చెప్పిందే చేస్తారు.. అలాగే చేసేదే చెబుతారు..

● సీఎం జగన్ పెద్ద మనసుతో.. ఒకటో తేదీ ఉదయం కోడి కూయకముందే దివ్యాంగులకు పెన్షన్లు అందిస్తున్నారు -కృష్ణాజిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు శరత్ కుమార్



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** రీజినల్ కోఆర్డినేటర్ మధు కిరణ్ తో కలిసి వైసీపీ ఎన్నికల కార్యాలయంలో కృష్ణాజిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు శరత్ కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ కూటమి నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మవద్దని, అధికారకాంక్షతో.. ఏ గడ్డి అయిన కరవడానికి చంద్రబాబు సిద్ధమయ్యాడు. దివ్యాంగులను సైతం అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేసే స్థితికి కుటమి నాయకులు దిగజారారు. దివ్యాంగులకు 6000 పెన్షన్ ఇస్తామంటు చంద్రబాబు మాయమాటలు చెబుతున్నాడు. టిడిపి ప్రభుత్వ హయాంలో అడ్డగోలు నిబంధనలతో.. వికలాంగులకు పెన్షన్లు అంతంత మాత్రం గానే ఇచ్చేవారు. పెన్షన్ తీసుకోవడానికి ఒకటో తేదీ నుండి 15వ తేదీ వం-కు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లు.. చంద్రబాబు మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి పథకానికి తప్పకుండా, తలా తొక లేని నిబంధనలు పెడతాడు. వికలాంగుల చట్టాన్ని అమలు చేస్తూ.. రాష్ట్రంలోని దివ్యాంగులకు సీఎం జగన్ హక్కులు కల్పించారు. 2019 ఎన్నికల్లో అవ్వ తాతలకు.. దివ్యాంగులకు సీఎం జగన్ ఇచ్చిన హామీని నూరు శాతం అమలు చేశారు.దమ్ముగా ధైర్యంగా అమలు చేసే అంశాలతోనే సీఎం జగన్ మేనిఫెస్టో విడుదల చేశారు. సీఎం జగన్ చెప్పిందే చేస్తారని అలాగే చేసేదే చెబుతారన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని దివ్యాంగుల అందరూ ఎమ్మెల్యే కొడాలి నానికు మద్దతుగా నిలిచి.. ఫ్యాను గుర్తుపై తమ రెండు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

# రాజ్యాంగాన్ని మార్చేస్తామంటున్న బిజెపి టిడిపి జనసేన కూటమి పార్టీలను ఓడించండి..

● పీవీ రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్..



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** బుధవారం మాల మహానాడు కృష్ణాజిల్లా అధ్యక్షులు పంతగాని సురేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండు అశోక్ కుమార్ మాట్లాడుతూ వర్గీకరణ ద్వారా దళితుల్లో విభజన తీసుకొచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్న కూటమి పార్టీలని ఓడించి మాలలు ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పాలని కోరారు. రాజ్యాంగ వ్యతిరేకమైన వర్గీకరణను కొట్టేసిన సుప్రీంకోర్టు అయిన చంద్రబాబు దానికి మద్దతు ఇవ్వడం చూస్తుంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మాలలు మరియు 10 లక్షల దళిత క్రైస్తవులు బిజెపి తెలుగుదేశం జనసేన కూటమిలకు వ్యతిరేకంగా ఓటు వేయనున్నారని చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలో ప్రైవేటీకరణ చేస్తున్నారని దీంతో షెడ్యూల్ కులాల రిజర్వేషన్ అమలు జరగడం లేదని ఈ నేపథ్యంలో రిజర్వేషన్ అమలు కావాలంటే రాష్ట్రంలోని 59 కులాలు అయినటువంటి ఎస్సీలంతా ఒక తాటిపైకి వచ్చి బిజెపి జనసేన టిడిపి పార్టీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులకు అందుతున్నటువంటి ఇంగ్లీష్ మీడియం గురించి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. భారత రాజ్యాంగం సక్రమంగా అమలు కావాలన్నా బిజెపి పార్టీని ఓడించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పివి రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాప సూర్య వరప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లచ్చిమల నరసింహారావు, పేయల పరుశురాం, కోనసీమ జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాస్, మట్ట గగన వీరుడు మాల మహానాడు అభిమాని మంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ అంటే ఎలక్షన్ కమిషన్ లా కాకుండా.. టిడిపి కమిషన్ లా పనిచేస్తుంది..

● వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవి నారాయణరెడ్డి



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** రాష్ట్రానికి చంద్రబాబు, మోడీ, పవన్ కళ్యాణ్ శత్రువులుగా మారారని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి మండిపడ్డారు. గుడివాడ వైసీపీ ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నారాయణరెడ్డి మాట్లాడారు. 2019లో రాష్ట్ర ప్రజలు ముగ్గురిని తరిమికొట్టారు, ఆ కక్షను ఇప్పుడు ప్రజలపై తీర్చుకునేందుకు రాష్ట్రంలో తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. వారికి అక్ష ఫలితంగానే రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా ఆగిపోయాయని నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేయూత, విద్యా దీవెన, లాంటి నాలుగు పథకాలకు నిధులు విడుదల కాకుండా ఎన్నికల కమిషన్ అడ్డుకోవడం దారుణమని ఆయన ఖండించారు. పక్కనున్న తెలంగాణలో అన్ని పథకా లు సక్రమంగా అమలు అవుతున్నాయని, కేవలం మన రాష్ట్రంలోనే పథకాలు అడ్డుకుంటున్నారని నారాయణరెడ్డి విమర్శించారు. ఎన్నికల సంఘం ఎలక్షన్ కమిషన్ లా కాకుండా టిడిపి కమిషన్ లా పనిచేస్తుం దని నారాయణరెడ్డి అన్నారు. పచ్చ మీడియాలో ఇవాళ వచ్చిన వార్తలను రేపు ఈసీ అమలు చేస్తుందని ఆయన అన్నారు. మా ప్రభు త్వం ముఖ్యమంత్రి జగన్ ప్రజల కోసమే పనిచేస్తున్నారు ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజలకు చేసే మంచిని ఆపమని నారాయణరెడ్డి అన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు చేస్తున్న అన్యాయాలకు ప్రజలు ఓట్లతో బుద్ధి చెబుతారని నారాయణరెడ్డి అన్నారు.

# గుడివాడలో టిడిపి జెండా ఎగరాలని కాంక్షిస్తూ.. శ్రీ లక్ష్మి నరసింహ సుదర్శన యాగం చేసిన గుడివాడ టిడిపి నేతలు



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** భగవంతుని ఆశీస్సులతో రైతులు సుభిక్షంగా ఉండాలి.. ప్రజలందరూ సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము తెలిపారు. బుధవారం నాగవరప్పాడులోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో సుదర్శన యాగం జరిగింది. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు మరియు టిడిపి నేతలతో కలిసి టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము యాగంలో పాల్గొన్నారు. యజ్ఞ కర్తలుగా మాజీ కౌన్సిలర్లు పొట్లూరి కృష్ణారావు దంపతులు మరియు వసంతవాడ దుర్గారావు దంపతులు యాగంలో పీటలపై కూర్చుని హెూమ పూజలు చేసారు. శాస్త్రోక్త పూజా కార్యక్రమాల అనంతరం, వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య యాగ హెూమంలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము పూర్ణాహుతి సమర్పించారు. భగవంతుని దీవెనలతో, వెనిగండ్ల రాము, టిడిపి ఘనవిజయం సాధించాలని, అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో గుడివాడలో చరిత్ర సృష్టిస్తామని గుడివాడ టిడిపి నేత లు పేర్కొన్నారు. ముఖ్యంగా కులమత వర్గాల గతీతంగా నియోజకవర్గంలోని కుటుంబాలన్నీ సంతోషంగా జీవించాలని, యాగంలో పూజలు చేశామని గుడివాడ టిడిపి నేతలు తెలిపారు. హెూమ పూజల అనంతరం వేద పండితులు వెనిగండ్ల రాముకు వేద ఆశీర్వచనాలు ఇచ్చి, స్వామివారి పూజా ప్రసాదాన్ని అందచేసారు. యాగ హెూమ పూజల్లో వేద పండితులు, నాగవరప్పాడు పెద్దలు, టిడిపి నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ : భారత ఎన్నికల సంఘం, సాధారణ ఎన్నికలు -2024 పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ ఓటు యొక్క ప్రాముఖ్యతను గుడివాడ పట్టణంలోని ప్రజలందరికీ తెలియపరుస్తూ గౌరవ మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. బాల సుబ్రమణ్యం గారు గుడివాడ పురపాలక సంఘం నందు మరియు నెహ్రూ చౌక్ సమీపంలో భారీ ఫ్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగినది. ఐనకుదురపేట మచిలీపట్నం జై హింద్ సెకండరీ స్కూల్ కి చెందిన టి. వెంకటేశ్వరమ్మ, 8th క్లాస్ విద్యార్థిని వేసిన చిత్రాన్ని ఫ్లెక్సీ లో వినియోగించడం విశేషం.**

**-గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :**

# రోడ్ షోలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి..



**జవహర్ నగర్,మే 8 (వార్తాప్రభ) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ రోడ్ షో లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మరియు మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా.. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ... అహకారంతో విర్రవీగుతున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంటు కు పంపాలని మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజల మీద ప్రేమ లేని వారికి, పరిపాలన అంటే తెలియని వాళ్లకు, కరోన కష్ట కాలంలో ప్రజలను పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఏం అభివృద్ధిని అందిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంను అద్భుతంగా అభివృద్ధి చేసినది కేసీఆర్ అని అన్నారు. హైదరాబాదును విశ్వనగరంగా తీర్చి దిద్ది, ప్రపంచ పటంలో నిలిపినది కేటీఆర్ అని మే 13 న జరిగే మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎం ప్యాడ్ లోని సీరియల్ నెం.4 పై నొక్కి కారు గుర్తుకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు,తదితరులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రఅభివృద్ధి జరగాలంటే చంద్రబాబు సీఎం గా మళ్లీ రావాలి - క్లస్టర్ ఇంచార్జి కాశీం వలి



**నందవరం,మే 8 (వార్తాప్రభ) :** వార్త ప్రభ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి అదేశాలమేరకు ఎన్నికల ప్రచారంలో బాగంగా ఈ రోజు నందవరం మండలం లోని మాచాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తు సూపర్ సిక్స్ పథకాలతో, ప్రజల యోగక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి మత్రమే ద్యేయంగా పెట్టుకొన్న తెలుగుదేశం పార్టి సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని మండల క్లస్టర్ ఇంచార్జి మాచాపురం ఖాసీం వలి, బడే షావలి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చాంద్ బాషా, దేవ సహాయం, వసంత్ గోపాల్, దావీద్, కాలేబు, చిన్న తిమ్మయ్య, రామాంజన్న చిన్నన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకటన

బందరు మండలం బొర్రపోతుపాలెం గ్రామకాపురస్థుడైన మంగదొడ్డి రామారావు గారికి బొర్రపోతు పాలెం గ్రామము నందు పూర్వపు ఆస్తి కలదు. మంగ దొడ్డి రామారావు గారు 23.05.2006న మరణించినారు. ఆయన తదనంతరం వారి ఆస్తి వారసుడు అయిన 1. మంగదొడ్డి శ్రీనివాసరావు 2.మంగదొడ్డి నాగబాబు 3.గంగుమోలు పద్మ 4.మాగంటి నాగమల్లేశ్వరి 5.కుందేటి ధనలక్ష్మి కలరు. మంగదొడ్డి శ్రీనివాసరావు మరియు నలుగురు కలిసి D.C. NO.871/2013 ద్వారా పార్టిషన్ చేసుకొని ఉన్నారు.తదనంతరం మంగదొడ్డి శ్రీనివాసరావునకు ఎ షెడ్యూల్ ద్వారా వచ్చిన ఆస్తి నుండి బుద్దాలపాలెం PACS నుందు ఋణము కొరకు దరఖాస్తు చేసి ఉన్నారు. ఈ భూమిపై ఎవరికైనను అభ్యంతరము ఉంటే ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలోపు తెలియజేయగలరు.

ఇట్లు : బుద్ధాలపాలెం PACS
సెల్ : 9701566922

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188